అనుదినం జనపక్షం



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

శనివారం 15 ఏప్రిల్ 2023

బొమ్మపూర్ క్రాస్ వద్ద తనిఖీలు

నవతెలంగాణ- మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని బొమ్మపూర్ క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం ఎస్ఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మహాదేవ్ పూర్ క్రాస్ వద్ద విస్తృత వాహన తనికీలు చేపట్టారు. వాహన ధ్రువ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఆయన వెంట సిఆర్పిఎఫ్, సివిల్ పోలీసులు ఉన్నారు.



దేశం గర్వపడేలా అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట : చీఫ్‌విప్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

భారతదేశం గర్వపడేలా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అంబేద్కర్ జయంతిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహ ప్రతిష్టించారని, ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో అంబేద్కర్ 132వ జయంతి మహోత్సవాల్లో వినయ్ భాస్కర్ పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి మాట్లాడారు. దేశంలోనే ఎత్తైన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్‌లో ప్రతిష్టించి త్వరలో ప్రారంభించ బోయే తెలంగాణ సెక్రటేరియట్‌కి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టారని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 ప్రకారం గాంధేయ మార్గంలో



శాంతిమార్గంలో కులాలకు మతాలకతీతంగా అతీతంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. దళితులందరూ ఆత్మగౌరవంతో ఆర్థికంగా నిలదొక్కోవడానికి దళితబంధు కింద ప్రతి కుటుంబానికి పది లక్షల రూపాయలు ఇస్తున్నారని అన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ పథకం ద్వారా పేద విద్యార్థులకు విదేశాలకు వెళ్లి చదువుకునే అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన అందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని అన్నారు. అంబేద్కర్ అంటే కేవలం దళితులకే కాదని అన్ని వర్గాల ప్రజల హక్కుల గురించి పోరాడారని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజల కోసం ఆలోచించారని అందరివాడు అని అన్నారు కొన్ని దుష్ట శక్తులు, కొన్ని పార్టీల నాయకులు కులాల మతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజల ఆశయ సాధనకు అభ్యున్నతికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని అన్నారు. ఇలాంటి వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలని అన్నారు. అంబేద్కర్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమ సమాజానికి కనుగుణంగా కేసీఆర్ పాలన సాగుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్తా పట్నాయక్, వరంగల్ నగర సీపీ ఏవీ రంగనాథ్, జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ ఇతర అధికారులు, నాయకులు కుల సంఘ నాయకులు ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



జార్జిరెడ్డి ఆశయాలు కొనసాగిద్దాం

• యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు. అక్కల బాపు యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రగతి శీల విద్యార్థి నాయకుడు కామ్రేడ్ జార్జి రెడ్డి ఆశయాలను కొనసాగించాలని యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్, తెలంగాణ మాలబెరీ రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్ కోరారు. జార్జిరెడ్డి 51వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని కొయ్యుర్ గ్రామంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ప్రగతి నిరోధక శక్తులు జార్జి రెడ్డిని 51 సంవత్సరాల క్రితం ఉస్మానియ యూనివర్సిటీలో దారుణంగా చంపారని అన్నారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నడిపిన నాయకుడు జార్జి రెడ్డి అన్నారు. జార్జిరెడ్డి నిర్వహిస్తున్న పోరాటాలను చూసి ఓర్వలేని తనంతో ఏబీవీపీ గుండాలు జార్జిరెడ్డి దారుణంగా చంపడం దుర్మార్గమైన చర్యన్నారు. విద్యార్థుల్లో విప్లవ కరమైన చైతన్యం తీసుకు రావడంలో జార్జి రెడ్డి చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. భగత్ సింగ్ , చేగువేరా లాంటి నాయకుల పోరాట స్పూర్తిని తీసుకుని విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తుంటే సంఘ వ్యతిరేక శక్తుల సహాయంతో ఏబీవీపీ దుర్మార్గమైన చర్య చేసిందన్నారు. దీంతో ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం ఆగిపోతుందని అనుకున్నారని, కానీ, అనేక విద్యార్థి, యువజనసంఘాలు జార్జిరెడ్డి స్పూర్తితో పోరాట నిర్మాణాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యుమన్ రైట్స్ మండల కమిటీ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు ముడుతనపల్లి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి జంబోజు రవిందర్, ప్రజా సంఘాల నాయకులు నరేల ఓదెలు, రాజనర్సు, ఎడ్ల రాములు పాల్గొన్నారు.



కొనసాగుతున్న కారు కొండ సడలమ్మ జాతర

• వాలీబాల్ జాతర క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ -తాడ్వాయి

మండలం లోని బేరంబోయిన వంశం 6 వ గొట్టు మూలం శ్రీ కారుకొండ సడలమ్మ జాతర ఘనంగా నిర్వహిస్తున్నామని, తుడుందెబ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి అరుణ్ కుమార్, జాతర నిర్వహణ కమిటీ అధ్యక్షులు గంగారం మాజీ సర్పంచ్ బడే రాంబాబు తెలిపారు. బుధవారం దోన గుట్ట నుండి వచ్చిన అమ్మవారు భుపతిపుర్ గద్దెకు చేరి గురువారం అన్నారం గద్దెల పైకి వచ్చిందని అన్నారు. కారుకొండ సడలమ్మ మూలానికి చెందిన యెట్టి, మైపతి,అన్నారం, కుడుముల, దనూరి, ఆత్రం వంశస్తులు, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ నుండి వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారని తెలిపారు. నేడు శనివారం మళ్ళీ దేవర వన ప్రవేశం చేయనున్నట్లు తెలిపారు. పూర్వం అన్నారం కేంద్రంగా కోయ రాజ్యం నడిచిన గడి కోట బావులు పురావస్తు ఆధారాలు నేటికీ సజీవంగా ఉన్నాయన్నారు. ఈ జాతర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. రెండు రోజులుగా జరుగుతున్న వాలీబాల్ క్రీడలలో 80 టీమ్ లు పాల్గొన్నాయని క్రీడల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు తాటి నవీన్, కోచ్ కొర్నిబేల్లి గణేష్ తెలిపారు. క్రీడలను జాతర నిర్వహణ కమిటీ అధ్యక్షులు ఇనాగ్రేషన్ చేయగా ఐటీడీఏ పెసా కొర్డినేటర్ కొమరం ప్రభాకర్, టీడబ్ల్యూటీయూ రాష్ట్ర అధ్యక్షు లు పోదెం కష్ణ ప్రసాద్, సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు మడే పూర్ణిమ, తుడుందెబ జిల్లా ఉపాధ్యక్షులు యెట్టి ప్రకాష్, మండల అధ్యక్షులు గౌరబోయిన మోహన్‌రావు, జీసీసీ ఏటూరు నాగారం చైర్మన్ పులుసం పురుషోత్తం, తదితరులు పరిచయం చేసుకున్నారు.



అనాధ బాలలను ఆదుకుంటాం

• బాలల సంక్షేమ సమితి సభ్యులు

నవతెలంగాణ - కాటారం

ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిన ముగ్గురు బాలలను అన్ని విధాలుగా ఆదుకుంటామని బాలల సంక్షేమ సమితి సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్, సందసాని రాజేంద్ర ప్రసాద్ లు హామీ ఇచ్చారు. మార్చి నెల 29 న ఓ పత్రికలో మద్దులపల్లి గ్రామంలోని అనాధ పిల్లల పరిస్థితి పై కథనం ప్రచురితమైన నేపథ్యంలో శుక్రవారం బాలల సంక్షేమ సమితి సభ్యులు బాలల ఇంటికి చేరుకొని వివరాలు ఆరా తీశారు. కుటుంబ పరిస్థితుల వల్ల చదువు మధ్యలోనే ఆపేసిన బాలలను పాఠశాలలో చేర్పించి జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారు అందించే స్పాన్సర్ షిప్ పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం మండల కేంద్రం లోని తిమోతి బాలుర ఆశ్రమంలో డాక్టర్ బీఆర్ అంబెద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బాలలు మెరుగైన విద్యను అభ్యసించి అంబ్కేర్ ఆశయాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి బాలల పరిరక్షణ అధికారి వెంకటస్వామి, బాలల సంరక్షణ అధికారి రాజకొమురయ్య, సోషల్ వర్కర్ శైలజ, ఔట్ రీచ్ వర్కర్ సోషల్ కుమార్, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

• సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్ కుమార్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. ఆస్పత్రి ఆవరణలో శుక్రవారం వైద్యుల సమక్షంలో సురేష్ కుమార్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోజురోజుకు ఆసుపత్రికి రోగుల సంఖ్య పెరుగుతుందన్నారు. ఎండ తీవ్రతకు తట్టుకోలేక చాలామంది రోగులు, రోగులకు సహాయకారిగా ఉండే వారు చల్లటి నీటి కోసం ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసిందన్నారు. దాంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు నీటిని వధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆసుపత్రి వైద్యులు దిలీప్ కుమార్, మధురిమ, హెడ్ నర్స్ వాణి, శారద ,నాగదేవి, స్వరూప, జోష్ణ లతోపాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని వేములపల్లి పోతుగల్లు గ్రామాల్లోని వాగుల నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. వేములపల్లి వాగు నుంచి వరి కోల్ గ్రామానికి చెందిన చెక్క కుమారస్వామి, మాసు తిరుపతి పోతుగల్లు వాగు నుంచి అదే గ్రామానికి చెందిన చింతల రవి నెంబర్ లేని ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తున్నారు. పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు వాహనాలను ఆపి తనిఖీ చేయగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా రవాణా చేస్తుండగా అట్టి వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు.

ప్రపంచ రాజ్యాంగాలలో భారత రాజ్యాంగం విభిన్నమైంది

• సింగరేణి ఏరియా జీఎం శ్రీనివాసరావు

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

ప్రపంచ దేశాలు అనుసరిస్తున్న రాజ్యాంగాలలో కెల్లా భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం విభిన్నమైనదని సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని సింగరేణి ఆధ్వర్యంలో జయశంకర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎం.వి. రావు అధ్యక్షత వహించగా ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి గజమాలను సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భీమ్



రావు అంబేద్కర్ మారుమూల ప్రాంతంలో పేదింటిలో జన్మించి తన జీవిత ఆశయ సాధనలో ఎంతో వివక్షకు గురై, ఆటుపోటులను ఎదుర్కొని ఆంగ్లేయుల పాలనలో ఉన్నత విద్యను అభ్యసించి భావి తరాల భవిష్యత్తుకు రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ దేశాలకే ఆదర్శప్రాయంగా నిలిచారని తెలిపారు. దాని ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, హక్కులు అని కొనియాడారు. దేశంలోని వివిధ మతాలు, వర్గాలు, కుల వ్యవస్థలు చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా దేశ ప్రజలందరూ ఐక్యతతో ఉండి దేశానికి, రాష్ట్రానికి, సింగరేణి సంస్థకు ఆదర్శంగా ఉండాలన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయా గనులలో, సింగరేణి పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం బి వెంకటయ్య, ఏజీఎంలు రామలింగం, ఎస్ జోతి, డీజీఎం కె సత్యనారాయణ, డీజీఎం(పర్సనల్) అజ్మీర తుకారం, పర్సనల్ మేనేజర్ బి శివ కేశవ, సీనియర్ పీఓ శ్యాంప్రసాద్, ఆయా గనుల సంక్షేమ అధికారులు ఆర్ చంద్రశేఖర్ లైసెన్ ఆఫీసర్, రమేష్ ఎస్టి లైసెన్ ఆఫీసర్, కష్ణస్వామి, ఎస్సీ అసోసియేషన్, గొల్ల రమేష్, ఎస్టి అసోసియేషన్, టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు ఏబూసి ఆగయ్య, ఏఐటీయూసీ నాయకులు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక దందాపై ఫారెస్ట్ అధికారుల మెరుపు దాడులు

• నాలుగు ట్రాక్టర్లు సీజ్, రేంజ్‌కు తరలింపు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కొయ్యుర్ ఫారెస్ట్ రేంజ్ అధికారి కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు తాడిచెర్ల సెక్షన్ అధికారి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో అక్రమ ఇసుక రవాణాపై ఫారెస్ట్ అధికారులు శుక్రవారం అర్ధరాత్రి మెరుపు దాడులు నిర్వహించారు.మండల కేంద్రమైన తాడిచెర్ల బిట్ పరిధిలోని దేశభందం మానేరు పరివాహక ప్రాంతంలో నుంచి రాత్రి వేళల్లో అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా భూపాలపల్లి మండలం నెరేడుపల్లి,కొంపల్లి



గ్రామాలకు అక్రమ ఇసుక వ్యాపారులు ఇసుక దందాను యథేచ్ఛగా సాగిస్తున్నారనే సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు మాటువేసి నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి కొయ్యుర్ ఫారెస్ట్ కార్యాలయానికి తరలించినట్లు సెక్షన్ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత నాలుగేళ్లలో ఇప్పటికి 250 ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నట్లుగా తెలిపారు.అక్రమ ఇసుక దందాకు ముకుతాడు వేసేందుకు తమవంతుగా ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీట్ అధికారులు మహేందర్, విష్ణువర్ధన్, అంజలి, శ్రీకాంత్, బి ఎస్కబ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకతాయిల చేష్టలతో నేలకోరిగిన వటవృక్షం

• అగ్గి రాజేయడం తో కాలి కూలిన వైనం
• విద్యుత్ తీగలు, స్తంభాలు ధ్వంసం
• నిలిచిన విద్యుత్ సరఫరా

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి వద్ద జాతీయ రహదారి పక్కన గల సుమారు 100ఏళ్ల పైన చరిత్ర కలిగిన వట వృక్షం ఆకతాయిల నిర్లక్షపు చేష్టలకు నెలకొరిగింది. గత రాత్రి గుర్తుతెలియని కొందరు వ్యక్తులు వక్షానికి అగ్గి రాజేయడం తో తీవ్ర మంటలు అలుముకున్నాయి. స్థానికులు గమనించి



మంటలు ఆర్పే ప్రయత్నం చెంసిన లాభం లేకుండా పోయింది. మంటలు అదుపులోకి రాకపోవడంతో వక్షం లోలోపల దగ్ధం కావడంతో విరిగి నెల కూలింది. వృక్షం విరిగి పడటంతో అక్కడే ఆనుకొని ఉన్న 33కెవి విద్యుత్ తీగల తెగిపోయి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అగ్నిమాపక యంత్రం సహాయంతో మంటలు అదుపులోకి తీసుకొచ్చారు. విద్యుత్ శాఖ సిబ్బంది తెగిపోయిన విద్యుత్ తీగలు మరమ్మతులు చేపట్టారు. ఏళ్ళ చరిత్ర కలిగిన మహా వృక్షం నేలకూలడంతో స్థానిక ప్రజానీకం కలవర చెందుతున్నారు. వృక్షంతో తమకున్న అనుభూతులు గుర్తు చేసుకొని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధి హామీ సిబ్బందికి పేస్కేల్ వర్తింపజేయాలి

• ఎంజీఎన్ ర్‌ఈజీఎస్ జాక్ ములుగు జిల్లా ముఖ్య సలహాదారులు ఎల్పీ రామ్

నవతెలంగాణ -తాడ్వాయి

ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎంజీఎన్ఆర్ఇజిఎస్ జాక్ ములుగు జిల్లా ముఖ్య సలహాదారుడు ఎల్ రాము డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో వారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఏర్పాటు



చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 382 మంది శిక్షణ పొందిన అభ్యర్థులు ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖలో 17 ఏళ్లుగా కాంట్రా క్టు పద్ధతి పై ఎఫ్ఏలు, టిఏలు, ఈసీలు, ఏపీవోలు కంప్యూటర్ ఆపరేటర్లు, బీఎఫ్‌టీలుగా పనిచేస్తున్నారని అన్నారు. ఒకే గూడు కింద ఐకెపి ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నామని, ఐకెపి సిబ్బందికి పే స్కేలు వర్తింప చేస్తూ జీవో ఎలా జారీ చేశారో తమకు కూడా అలాగే పే స్కేల్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఏలు శిరీష, సురేష్, బిఎఫ్‌టి రాజ్‌కుమార్, సిఓలు శ్రీకాంత్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

16న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

మండలంలోని కొరికిశాల ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థుల ప్రవేశాల కొరకు ఈ నెల 16న మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హైమావతి తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు మీ సేవలో హాల్ టికెట్‌లు డౌన్లోడ్ చేసుకొని ప్రవేశ పరీక్షకు హాజరుకావాలని తెలిపారు. ఆరో తరగతిలో 100 సీట్లకు గాను ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు మిగిలిన సీట్లకు మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. హాల్ టికెట్లను మీసేవా ద్వారా telanganams.cgg.gov.in అనే వెబ్ సెట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. పరీక్ష సమయానికి అరగంట ముందు చేరుకోవాలని ఏదైనా సందేహాలు ఉంటే 9573207646, 9030367240లో సంప్రదించాలని కోరారు.

బాధిత కుటుంబానికి పైడాకుల అశోక్ చేయూత

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని జల్వాయి గ్రామానికి చెందిన బాలాజీ రాధా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. బాధిత కుటుంబానికి టిపిసిసి కార్యదర్శి పైడాకుల అశోక్ శుక్రవారం 50 కిలోల బియ్యాన్ని సహాయంగా అందించి చేయూత నివ్వగా ఉపసర్పంచ్ ప్రసాద్ వాటిని శుక్రవారం బాధతులకు అందించారు. రాజు కుటుంబానికి ఆర్థిక భరోసాగా ఉంటామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

16న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

• మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-మహాదేవపూర్

బీఆర్ఎస్ శ్రేణులంతా సమన్వయంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రేపు ఆదివారం ఉదయం 11 గంటలకు మహాదేవపూర్ మండల కేంద్రంలో మండల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షులు, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాస్ రావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు , వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్, పార్టీ ఆత్మీయ సమ్మేళనాల జిల్లా ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. మంథని నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, వైస్ ఎంపీపీ, పీఏసీఎస్ చైర్మెన్ రైతు బంధు సమితి మండల అధ్యక్షులు,ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్లు, కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు.



హెడ్ కానిస్టేబుల్ కుటుంబీకులకు జిల్లా ఎస్పీ పరామర్శ

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా పోలీస్ అర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వహిస్తూ అనుకోనివిధంగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్ శుక్రవారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని స్వగృహంలో ప్రసాద్ పార్థివ దేహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలని, ములుగు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా రావాల్సిన అన్ని లాభాలు మంజూరు అయ్యేలా చూస్తానని అన్నారు. ఉద్యోగ అర్హత కలిగిన కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం లభించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, ఆర్ఐ అడ్మిన్ వెంకటనారాయణ, ఆర్ఐ హొంగార్డ్ స్వామి, వెంకటాపూర్ ఎస్సై తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



అగ్ని ప్రమాదాలను అరికడదాం : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

అగ్నిప్రమాదాలను అరికడదాం జాతి సంపదను పెంపొద్దిమని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అగ్నిమాపక అధికారి ఎండీ అబ్దుల్ రహీమ్ ఆధ్వర్యంలో అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్ ను ఎమ్మెల్యే సీతక్క శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబాయి విక్టోరియా డాక్ యార్డ్లో ఒక నౌకకు అగ్ని ప్రమాదం సంభవించి విధి నిర్వహణలో 66 మంది అసువులు బాసినట్టు తెలిపారు. అగ్నిమాపక దళ సిబ్బంది స్మారకార్థం ఏటా ఏప్రిల్ 14 నుండి 20వ తేది వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహిస్తున్నారని అన్నారు. కర్తవ్య నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక దళ సిబ్బందికి నివాళులర్పించడం, అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి ప్రచారం చేస్తూ చైతన్య వంతులను చేయడం ఈ వారోత్సవాల ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి ఎండీ అబ్దుల్ రహీమ్, సిబ్బంది మహేశ్వర్, నగేష్,శ్రీనివాస్, భార్గవ్, ప్రభు,సురేందర్, దనుసింగ్ లు పాల్గొన్నారు.



సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండలంలోని రంగయ్యపల్లి గ్రామంలో శుక్రవారం సిసి కెమెరాల ఏర్పాటు అవగాహన సదస్సు గ్రామ సర్పంచ్ దగ్గు సంధ్య వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించగా రేగొండ ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో సీసీ కెమెరా ఏర్పాటుకు ఆ గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరిస్తున్నారని ఆయన అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు వలన గ్రామంలో ఎలాంటి దోపిడి దొంగతనాలు జరగకుండా అరికట్టవచ్చని, ఎవరైనా అపరిచిత వ్యక్తులు గ్రామాల్లోకి ప్రవేశించినట్లయితే సీసీ కెమెరా ఫుటేజ్ ద్వారా వ్యక్తిని గుర్తించవచ్చు అని అన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని తెలిపారు. రంగయ్యపల్లి గ్రామంలో కూడా సిసి కెమెరాల ఏర్పాటుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించాలని అన్నారు. మొదటగా రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి రేగొండ పోలీసుల తరపున 2000 రూపాయలను గ్రామ సర్పంచ్ సంధ్య వెంకటేశ్వరరావుకు విరాళంగా అందించి రసీదును తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

• ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ -తాడ్వాయి



గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ములుగు జిల్లా జడ్పీ వైస్‌చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని బీరెల్లిలో కలెక్టర్ ప్రత్యేకంగా డి ఎం ఎఫ్ టి నిధుల నుండి మంజూరు చేసిన ఫార్మేషన్ రోడ్డు పనులను శుక్రవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ పల్లె ప్రగతి ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రబుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు దేశం లోనే నెంబర్‌వన్‌గా నిలిచాయని అన్నారు. మూడోసారి కూడా తెలంగాణలో ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని జోస్యం చెప్పారు. సీఎం కేసీఆర్ కు దేశవ్యాప్తంగా బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. కాగా బీరెల్లి గ్రామానికి ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ఎన్నో సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలకు తోడ్పటు అందించారని అన్నారు. బీరెల్లి పంట పొలాలకు ప్రత్యేక నిధులలో 10 లక్షలు మంజూరు చేసినందుకు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య సీనియర్ నాయకులు జాజా నర్సింహారావ్, సిద్దబోయిన వసంతరావు, మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్, గ్రామాకమిటి అధ్యక్షులు దాయ రోశయ్య కొర్నెబెల్లి శేషగిరి, యాలం విక్రమ్, నాయకులు బత్తిని రామయ్య, సాంబరత్తి, ఎడుళ్ల బాబు, కేక్కర్ల శ్రీకాంత్, గదాదాసు దేవయ్య, ఎదుల్లపూర్ కోటి, బాలసాని కష్ణ, బెజ్జరీ శ్రీకాంత్, బాసాని హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట



ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశానుసారం పలువురు బాధితులకు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన దుర్గం స్వరూపకు రూ.11500, మండల కేంద్రానికి చెందిన నందినికి రూ.12 వేలముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించినట్లు తెలిపారు. సామాన్య ప్రజలు సైతం కార్పొరేట్ వైద్యాన్ని పొంది బిల్లుల ద్వారా పెట్టిన రూపాయలను రికవరీ చేసుకోవడం కోసం రూపొందించిన ఈ పథకంలో బాధితులకు అండగా ఉండి చెక్కులను ఇప్పించారన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు రసపుత్ సీతారాం నాయక్, జంపాల ప్రభాకర్, ఎంపీటీసీలు చాపల ఉమాదేవి- నరేందర్ రెడ్డి, గుండెబోయిన నాగలక్ష్మి- అనిల్ యాదవ్, పాలడుగు వెంకటకష్ణ, తేళ్ల హరిప్రసాద్, వేల్పుగొండ పూర్ణ, సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జెట్టి సోమయ్య పెండెం శ్రీకాంత్, సర్పంచ్ ముద్దబోయిన రాము, ఉపసర్పంచ్ బద్దం లింగారెడ్డి, రామచంద్రపు వెంకటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ







అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం : జిల్లా ఎస్పీ

నవతెలంగాణ- ములుగు

అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా తన కార్యాలయంలో శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఎస్పీ నివాళులు అర్పించారు. దేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు అంబేద్కర్ అని అన్నారు. ములుగు భూపాలపల్లి ఓఎస్డి అశోక్ కుమార్, అదనపు ఎస్పీ సదానందం, సిసిఎస్ సీఐ రవీందర్, సీఐ ములుగు రంజిత్ కుమార్, ఆర్ఐ అడ్మిన్ వెంకటనారాయణ, ఆర్ఐ ఆపరేషన్స్ కిరణ్ ఆర్ఎస్ఐ నిర్మల సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో

అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డాక్టర్స్ అసోసియేషన్ తరపున, ములుగు జిల్లా వివిధ పీహెచ్సీల వైద్యులైన జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ నిఖిల్, డాక్టర్ మధు, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ చంద్రకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య పాల్గొని మాట్లాడారు. నేటి యువతరం అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తక పఠనం చేసి భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలన్నారు. వైద్యులతోపాటు కార్యాలయ సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్ సమ్మయ్య, డీఈఓ సతీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం లోని కన్నాయిగూడెం గ్రామానికి చెందిన దనసరి నర్సక్క ఇటీవల మరణించింది. బాధిత కుటుంబాన్ని ములుగు ఎమ్మెల్యే సీతక్క శుక్రవారం పరామర్శించారు. వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన మోరే రాజు, మందల మల్లారెడ్డి సతీమణి మందల లక్ష్మి ఇటీవల మరణించగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి బండి శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొంతర వేణి కుమార్,మండల ఉపాధ్యక్షులు రఘు,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి శ్యామ్ పాల్గొన్నారు.



నిరుద్యోగ మార్చ్ విజయవంతం చేయాలి

బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కీర్తి రెడ్డి

నవతెలంగాణ-గణపురం

నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ భూపాలపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి కీర్తి రెడ్డి అన్నారు. శుక్రవారం చెల్పూర్ గ్రామంలో పార్టీ మండలాధ్యక్షులు జిట్ట బోయిన సాంబయ్య ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చి నేటికీ అమలు చేయకపోవడం విడ్డూరమన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టే నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శివ, పూర్ణ చందర్, భాస్కర్ రావు, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఇటీవల చనిపోయిన జిమ్మిడి సందీప్ కుటుంబానికి టీడబ్ల్యూ టీయు రాష్ట్ర అధ్యక్షులు పోదెం కృష్ణ ప్రసాద్ శుక్రవారం పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని సహాయంగా అందించారు. సందీప్ మృతి బాధాకరమని అన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ జీసీసీ డైరెక్టర్ పులుసమ్ పురుషోత్తం, సర్పంచ్ స్వాతి వాగానాయక్, గ్రామ పెద్దలు బోదెబోయిన ముత్తయ్య, జిమ్మిడి దామోదర్ , బి ఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జల్లెల కొమురయ్య, మాఆర్ఎస్ గ్రామ నాయకులు ఈక రామారావు, కల్తీ నారాయణ, తండ సమ్మయ్య, జిమ్మిడి రవి, రవీందర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ-పలిమెల

పలిమెల మండలం పంకెన గ్రామంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేవీపీఎస్ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ దేశంలో అన్ని కులాలు అందరితో సమానంగా బతికేలా హక్కులు కల్పించారన్నారు. వెనుక బడిన వారికోసం రిజర్వేషన్లు కల్పించాడని, అణగారిన వర్గాల ప్రజలకోసం నిరంతరం కృషి చేశాడన్నారు కేవీపీఎస్ మండల అధ్యక్షుడు పాగె పొట్టయ్య గౌరవ అధ్యక్షుడు ఎర్ని శ్రీను, ఇతర నాయకులు ఎర్ని సుధాకర్, పాగె రాజయ్య, పాగె. సంతోష్, జాడి భాస్కర్, పాగె భాస్కర్, చిలుముల సంతోష్, బొచ్చు సమ్మయ్య, గుండ్లపల్లి రాజయ్య, కల్వపల్లి సుధాకర్, వెంకటి, మోతా గట్టయ్య, రెనికుంట్ల రమేష్, కిష్టయ్య పాగె. వైకుంఠం, కల్లూరి దుర్గయ్య, దస్తగిరి, దుర్గ తిరుపతి, మోహన్, సురేష్, వినయ్, రమేష్, నిర్మల, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధన దిశగా సీఎం కేసీఆర్ కృషి







జిల్లా అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రపంచ మేధావి బీఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నాడని అదనపు కలెక్టర్ దివాకర్ తెలిపారు. శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి పురస్కరించుకొని జిల్లాలో అంబేద్కర్ జంక్షన్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సభ ప్రాంగణం వద్ద అదనపు కలెక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ స్ఫూర్తితో దేశాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో జిల్లాలో మే 31 లోపు ప్రతి మండలంలో 2 గ్రంథాలయ గదులు ఏర్పాటు చేస్తామన్నారు. భూపాలపల్లి పట్టణంలో అంబేద్కర్ జంక్షన్ సుందరీకరణ పనులు, అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదనపు ఎస్పీ శ్రీనివాసులు, డీఎస్పి ఏ రాములు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణిసిద్దు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, వివిధ సంఘాల నాయకులు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి
: జిల్లా అదనపు ఎస్పి వి శ్రీనివాసులు

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా అడిషనల్ ఎస్పీ వి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. అనంతరం అడిషనల్ ఎస్పి మాట్లాడుతూ సమాజ రుగ్మతలను దూరం చేసేందుకు పాటుపడిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ వి శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పి ఏ రాములు, భూపాలపల్లి సిఐ రామ్ నర్సింహారెడ్డి, ఇన్‌స్పెక్టర్లు సతీష్ సంతోష్, రాజేశ్వరరావు శ్రీకాంత్ పాల్గొన్నారు.

దళితుల జీవితాల్లో వెలుగులు
: మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి

ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో దళితుల జీవితాల్లో వెలుగులు నింపాయని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకట రాణి అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని జిల్లా పార్టీ కార్యాలయంలో, భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షులు కటకం జనార్దన్, గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభా రఘుపతి, కౌన్సిలర్లు రాజు, మురళీధర్, సమ్మయ్య, పూలమ్మ, రేణుక, హారిక శ్రీనివాస్ రజిత శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ బిడ్డల పోశయ్య , టౌన్ అధ్యక్షురాలు తిరుపతమ్మ, జిల్లా నాయకులు తాటి అశోక్ పైడిపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి
: గండ్ర సత్యనారాయణరావు

అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి గండ్ర సత్యనారాయణ రావు పూలమాల వేసి నివాళులర్పించారు. రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని కూని చేస్తున్నాయన్నారు. ప్రశ్నించే గొంతులను అణిచివేస్తున్నారని,దళిత బంధు నిరుపేదలకు ఇవ్వకుండా వారి పార్టీ కార్యకర్తలకు ఇస్తు నిరుపేద దళిత కుటుంబాలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం పాటు పడాలని అన్నారు. పట్టణ అధ్యక్షుడు దేవన్, కౌన్సిలర్ శ్రీనివాస్, అంబాల శ్రీను,యూత్ కాంగ్రెస్ నాయకులు తోట రంజిత్, రజనీకాంత్, విజయ్, రాజేష్, తదితరులు ఉన్నారు

మహోన్నత కీర్తి శిఖరం అంబేద్కర్
బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కీర్తిరెడ్డి

మహోన్నత కీర్తి శిఖరం అంబేద్కర్ అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని భూపాలపల్లిలో నిర్వహించారు. కీర్తి రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అర్బన్ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రాంరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి మందల రఘునాథరెడ్డి, అర్బన్ ఉపాధ్యక్షులు కరివేద మనోహర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కోరే సుధాకర్, ఉపాధ్యక్షులు పడకంటి పురుషోత్తం, ఉపాధ్యక్షులు జోగుల కుమార్ పాల్గొన్నారు.

అందరివాడు అంబేద్కర్ : వైఎస్సార్‌టీపీ

అంబేద్కర్ జయంతి వేడుకలను భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు అప్పం కిషన్ పూల మాలలు వేసి నివాళులు అర్పించ మాట్లాడారు. కోట్లాది జీవితాలలో వెలుగులు నింపిన మహాత్ముడు అంబేద్కర్ అని అన్నారు. మధుకర్‌రెడ్డి, కుసుమ రామకృష్ణ, విజయగిరి, నరేష్, పార్నంది క్రాంతి, మోహన్ సారంగపాణి, రాజు తిరుపతి, రమేష్ పాల్గొన్నారు.

దళిత శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో...

డీఎస్‌పీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. డిఎస్‌పి జెండా ఆవిష్కరణ చేసి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్ డీఎస్పీ జెండా ఎగరవేశారు. డాక్టర్ విశారదన్ మహారాజు రాష్ట్రంలోని 33 జిల్లాలు 300 మండలాల, 10,000 గ్రామాల మీదుగా పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర చేస్తూ 33 జిల్లాల మీదుగా హైదరాబాద్ మహానగరంలో పాదయాత్ర చేస్తున్నాడన్నారు. మే 5న స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభ 10 లక్షల మందితో జరుగుతుందని, విజయవంతం చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, జగన్, సంపత్ , రమేష్, కమలాకర్, తిరుపతి, రాజేష్, పుల్యాల తిరుపతి , భద్రయ్య, రాజయ్య, శంకర్ బీసీ(చాకలి), మండల నాయకులు ప్రవీణ్ పాల్గొన్నారు

పెద్దాపూర్ గ్రామంలో ...

భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సర్పంచ్ మామిడి మొండయ్య, పంచాయతీ కార్యదర్శి కవిత, అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడు రత్నం అశోక్, ముఖ్య సలహాదారు ఎర్రం కిరణ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు కళ్యాణ్, హరికష్ణ ,రంజిత్, రాజ్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కుమార్ స్వామి , కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రవి పాల్గొన్నారు.













అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి
సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థానిక ఏఐటియుసి కొమురయ్య భవన్‌లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు సోతుకు. ప్రవీణ్, క్యాతారాజ్, సతీష్, కొరిమి. సుగుణ, నేరెళ్ల.జోసఫ్, రాజేశ్వరి, శ్రీకాంత్, రాంచేందర్,తాళ్ల పోశం, మాటేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ ఆశయాలే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు

మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మహాదేవపూర్

అంబేద్కర్ ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని, అంబేద్కర్ ఆశయాలే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అనానరు. శుక్రవారం మండలంలోని అంబటిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని విగ్రహ కమిటీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష్మని అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆ ప్రాంతంలోని ప్రజలు విద్యావంతులు కావాలన్నారు అందుకు అనుగుణంగానే పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేశామని అన్నారు మంథని ప్రాంతంలో రాయలసీమ వాతావరణాన్ని సృష్టించడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని, దానిని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీపాదరావు ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు, భూపాల పల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు జి సత్యనారాయణ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రీతం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష, నేతకాని రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్, జెడ్పిటిసి గుడాల అరుణ సర్పంచ్ విలాసరావు, ఎంపీటీసీలు దుర్గయ్య, ఆకుతోట సుధాకర్, విగ్రహ కమిటీ అధ్యక్షులు పత్తి మల్లేష్, అశోక్, మండల యూత్ అధ్యక్షులు కటకం అశోక్ కాటారం ఎంపీపీ సమ్మయ్య, పలిమల ఎంపీపీ బుచ్చక్క, పలిమెల అధ్యక్షులు చిన్నన్న, యూత్ అధ్యక్షులు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు అంబేద్కర్ విగ్రహం ముట్టుకునే అర్హత లేదు

బీఎస్పీ జిల్లా కో ఆర్డినేటర్ మైస సతీష్
జిల్లా అధ్యక్షులు శనిగరపు నరేష్ కుమార్

నవతెలంగాణ - ములుగు

బీఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం జిల్లా ఉపాధ్యక్షుడు బిసీ నాయకులు, అన్నం మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కో ఆర్డినేటర్ మైసా సతీశ్, జిల్లా అధ్యక్షులు శనిగరపు నరేష్ కుమార్ హజరై మాట్లాడారు. అంబేద్కర్ పోరాటం వల్ల ఈ దేశ ప్రజానీకానికి ఓటు హక్కు వచ్చిందని అన్నారు. ఆ ఓటుతో రాజ్యాంగం ద్వారా ఈ దేశానికి 95 శాతం వున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ అగ్ర వర్ణ పేదలు పాలకులు కావాలని కలలు కన్నారని తెలిపారు. నేడు ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు పన్నుతున్నాయన్నారు. 9 ఏండ్లుగా అంబేద్కర్ విగ్రహంకు దండ వేయని ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు 125 అంబెద్కర్ విగ్రహం ఏర్పాటు అనేది ఓట్ల కోసమేనని అన్నారు. ఎందుకు 2 ఏండ్లుగా ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్‌ను ఏర్పాటు చేయ లేదని ప్రశ్నించారు. 30 లక్షల నిరుద్యోగులను టీఎస్పీ ఎస్సీ ప్రశ్నా పత్రాలను లీకు చేసి మోసం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వం లో చేసిన ఆమరణ నిరహార దీక్ష ఫలితంగా న్యాయం జరిగిందని తెలిపారు. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వం లో తెలంగాణలో బహుజన రాజ్యాధికారం సాధిస్తామని, అంబేద్కర్ ఆశయ సాధన కోసం పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చాగంటి రమేష్, కార్యదర్శి శ్రీకాంత్, అసెంబ్లీ నాయకులు అన్నరపు పవన్ కుమార్, పట్టణ అధ్యక్షులు రఘువీర్, నాయకులు మధరి రాజేష్, బుర్రి దేవేందర్, జాన్ను రాజు, స్వామి, శ్రీకాంత్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశీర్వాదం లభిస్తే...

ములుగు జిల్లా ను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తా
సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా
మహిళా అధ్యక్షురాలు మడే పూర్ణిమ

నవతెలంగాణ -తాడ్వాయి



ప్రజల ఆశీర్వాదం లభిస్తే ములుగు జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తా అని సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు మడె పూర్ణిమ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మడె పూర్ణిమ హాజరై మాట్లాడుతూ ములుగు జిల్లాలో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. కాకతీయులు నిర్మించిన చెరువులు, గోదావరి జలాలు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. దీంతో వరి, మిర్చి పత్తి లాంటి బంగారు పంటలు పండుతాయని, కానీ ఇక్కడ మిల్లులు ఏర్పాటు చేయడానికి అనుకూల మైన వాతావరణం ఉన్నప్పటికీ పాలకులు ఆ దిశగా అడుగులు వేయట్లేదన్నారు. గోదావరి నుండి రోజుకు లక్ష లాది రూపాయల ఇసుక తరలి పోతోందని, ఇక్కడి ఆదివాసీల బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ములుగు జిల్లా మల్లంపల్లి నుండి రోజుకు లక్ష ల రూపాయల ఎర్ర మట్టి ఆంధ్ర పరిశ్రమలకోసం తరలి పోతున్నతన్నదని అన్నారు. ఇక్కడి పాలకులకు సిమెంట్ ఐరన్ పరిశ్రమలను ఏర్పాటు చేయాలన్న ధ్యాస లేదు అన్నారు ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన, ప్రజలు నిజాయితీ ఆశీర్వదించాలని కోరారు.

హైదరాబాద్‌కు తరలిన నాయకులు

నవతెలంగాణ-మహాదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు మహాదేవపూర్ మండలం నుండి శుక్రవారం దళిత ప్రజా ప్రతినిధులు, యువకులు, అధికారులు తరలివెళ్లారు. కాగా బస్ ను జెండా ఎంపీపీ బి రాణీబాయి రామారావు ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రఘువరన్, ఎంపీడీఓ రవీంద్రనాథ్, ఎంపీఓ ప్రసాద్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని వంద పడక ఆసుపత్రిలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించి సుమారు 50మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పుల్ల సజన్, శేఖర్, శ్రీకాంత్, శ్రీధర్ ,రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అంబేద్కర్ జయంతి

మహదేవపూర్ : ఎంపీపీ బి రాణీబాయి రామారావు అధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీపీ బి రాణీబాయి రామారావు, జెడ్పీటీసీ అరుణ శ్రీనివాస్, తహశీల్దార్ శంకర్, ఎంపీటీసీ సుధాకర్, వామన్ రావు, శ్రీకాంత్, మల్లేష్, సునీత, నాగమ్మ పాల్గొ న్నారు.

కాటారం : అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను కాటారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంథని ఎమ్మెల్యే మాజీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అంబేద్కర్ విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించినప్పుడే నిజమైన నివాళులు అర్పించినట్లన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీపీ సమ్మయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. డీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్యాల శ్రీనివాస్ మహారాజ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. దామరకుంట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

మహాదేవపూర్ : మండల కేంద్రంలో అంబేద్కర్ ఉత్సవ కమీటీ చైర్మన్ తూటిచెర్ల దుర్గయ్య మాదిగ అధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు మహాదేవపూర్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఎంపీపీ రాణిబాయ్ జెడ్పిటిసి గూడాల అరుణ హజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. తహసీల్దారు శంకర్ , సిఐ టి కిరణ్ హజరై మహనీయులకు పూలమాల వేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ బ్లాక్ నాయకులు కోట రాజబాపు, సర్పంచ్ శ్రీపతి బాపు, ఎంపిటీసి ఆకుతోట సుధాకర్, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమత మనోహర్, గ్రంథాలయ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కోయ్యల సత్యం, మండల నాయకులు అవిల్ల సమ్మయ్య, నాయకులు లింగాల నిఖిల్ కోయ్యల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ర్యాలీ...

మండల కేంద్రంలో ఐబి గెస్ట్ హౌస్ నుంచి బైక్ ర్యాలి చేపట్టి ప్రధాన కూడలి నుండి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. సీఐ కిరణ్, ఏంఆర్‌పి ఎస్ మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేశ్, ఉపాధ్యాయులు పసుల శంకర్, నేతకాని సంఘం మండల అధ్యక్షులు గోగుల నాగేందర్, నేతకాని సంఘం జిల్లా యూత్ ఉపాధ్యక్షులు గొగుల మధుకర్, రజక సంఘ నాయకులు వెంకటయ్య, కొక్కు లక్ష్మినారాయణ, ఏ ఆర్‌పియస్ నాయకులు రవితేజ, కుమార్, సమ్మయ్య, అంబేద్కర్ సంఘ నాయకులు పెద్ద సమ్మయ్య, రాజయ్య, సమ్మయ్య ప్రభుకుమార్ పాలొన్నారు.

గోవిందరావుపేట : అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పస్రా గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం నాయకుడు మడిపల్లి శ్యాంబాబు ఆధ్వర్యంలో 163వ జాతీయ రహదారిపై పస్రా చౌరస్తాలో ప్రజా సంఘాల నాయకులు కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంబేద్కర్ సేవలను స్మరించారు. ఎంఎస్పి ములుగు జిల్లా ఇన్చార్జి ఇరుగు పైడి,బిజెపి రాష్ట్ర నాయకులు తక్కలపల్లి దేవేందర్ రావు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీస్, బిజెపి జిల్లా నాయకులు కర్ర సాంబశివరెడ్డి,అంబేద్కర్ యువజన సంఘం పెద్దలుకోళ్లపాక పోశాలు,దీపాక కష్ణ, బిజెపి నాయకులుమెరుగు సత్యనారాయణ, మహేందర్ రెడ్డి, ప్రజా సంతాల నాయకులు నాగేశ్వరరావు. పద్మశాలి సంఘం ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గారావు, భద్రయ పాల్గొన్నారు.

వాజేడు : అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు వాజేడు మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, దళిత సంఘాలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో అయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మొట్లగూడెం గ్రామంలో అంబేద్కర్ జయంతిని కుమ్మరి రాంబాబు, జనగం కేశవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు వితరణగా అందించారు. బహుజన సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్, ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి, మురుమూరు గ్రామపంచాయతీ సర్పంచ్ నరేష్ కుమార్, ఉప సర్పంచ్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.










మహాదేవపూర్ : కాలేశ్వరం గ్రామంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలను శనిగరం గణపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజా పతినిధులు, సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత, మోహన్ రెడ్డి, ఎంపీటీసీ రెవెళ్లి మమతా, నాగరాజు ,ఉప సర్పంచ్ ఆరుట్ల పవన్, నాయకులు అంబేద్కర్ అభిమానులు పాల్గొని అంబేద్కర్ సేవలు కొనియాడారు. సర్పంచ్ కూడా విగ్రహం ఆవిష్కరిస్తామని హామీనిచ్చారు. ప్రధానకార్యదర్శి చాకినారపు రాజయ్య, కార్యదర్శి రానప్రతాప్ ప్రచార కార్యదర్శి చాకినారపు రాజశేఖర్, సీనియర్ నాయకులు లేతకరి తిరుపతి, బెల్లంపెల్లి రాజయ్య పాల్గొన్నారు. అదేవిధంగా అన్నారం గ్రామంలో మంచినీళ్ల దుర్గయ్య ఆధ్వర్యంలో, ఎడపెల్లి గ్రామంలో జక్కయ్య ఆధ్వర్యంలో, సూరారం గ్రామంలో సర్పంచ్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో, పెద్దంపేట గ్రామంలో సర్పంచ్ సత్యసాగర్ ఆధ్వర్యంలో, మహాదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు, జెడ్పిటిసి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు.

అంబేద్కర్ జయంతి సందర్భంగా...
ప్రత్యేక గ్రామ సభ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రత్యేక గ్రామ సభ సర్పంచ్ శ్రీపతిబాపు అధ్యక్షతన జరిగింది. స్వపరిపాలన సంస్థల్లో సుపరిపాలన అందాలంటే రాజ్యాంగ చట్టాలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు రూపొందిం చబడాలని, గ్రామ స్థాయిలో సమర్ధవంతంగా అమలైతేనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విజయవంతం అవుతాయని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. దేశ చరిత్రలో అతిపెద్ద 125అడుగుల ఎత్తైన నిలువెత్తు విగ్రహాన్ని ఆవిష్కరించడం మహోన్నతమైన ఘట్టం అని అన్నారు. తెలంగాణ చరిత్రలో కేసీఆర్ పేరు చెరగని సంతకంగా లిఖించబడిన రోజుగా అభివర్ణించారు. అంబేద్కర్ లేకుంటే హక్కులు ఉండేవి కావని, ప్రజలు స్వేచ్ఛగా జీవించేవారు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కదార్ల శంకర్, పోత రామకృష్ణ, గ్రామ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ పోత వెంకటస్వామి, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, నాయకులు దుర్గం పోచయ్య,బుద్ధ మహేష్, మరో గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జాడి సురేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. గ్రామ కార్యదర్శి మంజూరు, ఫీల్డ్ స్టేటంట్ సమ్మయ్య పాల్గొన్నారు.







కంఠమహేశ్వర స్వామి ఆలయానికి రూ.2లక్షల విరాళం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని టి.సోమారం గుంటూరు పల్లికి చెందిన చిన్నం లక్ష్మీనారాయణ కుమారుడు చిన్నం రామారావు వారి తాత హనుమంతరావు గారి జ్ఞాపకార్థం పర్వతగిరి శ్రీ కంఠమహేశ్వర స్వామి గుడికి శుక్రవారం రూ.2,00,116లు పర్వతగిరి గీతా పారిశ్రామిక సహకార సంఘానికి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలోపుల్లూరు సారయ్య, రంగు కుమార్, తీగల వీరస్వామి, కక్కర్ల యాకాంబరం, దయాకర్, వెంకటేశ్వర్లు, వెంకన్న, యాకన్న, మహేష్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

16న గురుకుల పాఠశాలలో బ్యాక్‌లాగ్ వేకెన్సీలకై ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలల్లో 6,7,8,9 తరగతులలో మిగిలి ఉన్న సీట్ల కొరకు ఏప్రిల్ 16న ప్రవేశపరీక్ష ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని మడికొండ నందు గల గురుకుల బాలికల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ డి.ఉమామహేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖాళీగా ఉన్న సీట్ల పూరింపు కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 16న ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షకుహాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్, ఆధార్ కార్డు, నీలి,నల్ల రంగు పెన్నులు, ప్యాడ్‌తో ఒక గంట ముందుగానే సంబంధిత సెంటర్‌కు చేరుకోవలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా మాస్క్ ధరించి కోవిడ్ నిబంధనలు పాటించలన్నారు.

నిరుపేదలకు న్యాయం జరిగినప్పుడే డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌కు నిజమైన నివాళులు

వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్



నవతెలంగాణ-హనుమకొండ

నిరుపేద వర్గాల ప్రజలకు మన ద్వారా న్యాయం జరిగినప్పుడే అంబేద్కర్ కు నిజమైన నివాళులు అని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని వరంగల్ పోలీస్ కమిషన రేట్ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ఆలోచనలకు తగ్గట్లుగా మనవిధులను కొనసాగించాలని, నిరుపేద వర్గాల ప్రజలకు న్యాయం అందించే విధంగా కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ, నిరుపేద వర్గాలకు తగు న్యాయం అందించినాడే అంబేద్కర్ కి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని పోలీస్ కమిషనర్ తెలియజేశారు. అంబేద్కర్‌కి నివాళులర్పించిన వారిలో క్రైమ్ డీసీపీ మురళీధర్, ఈస్ట్ జోన్ డిసిపి కరుణాకర్, అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్ కుమార్, ఎసిపిలు అనంతయ్య, సురేంద్ర, ఆర్ఐలు నగేష్, భాస్కర్, చంద్రశేఖర్,ఇన్‌స్పెక్టర్లు రమేష్,కరుణాకర్, జనార్ధన్ రెడ్డి, పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధి శోభన్, పరిపాలన విభాగంఅధికారులు, పోలీస్ సిబ్బంది వున్నారు.

నేడు నగరంలో ట్రాఫిక్ మళ్లింపు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నేడు బీజేపీ నిర్వహించతలపెట్టిన నిరుద్యోగ మార్చ్‌ర్యాలీసందర్భంగా వరంగల్, హనుమకొండ నగరాల్లోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు వుంటుం దని వరంగల్‌కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపీ మధుసూధన్ ప్రకటించారు.ట్రాఫిక్ మళ్లింపుకు సంబంధించి ట్రాఫిక్ ఏసీపీ వివరాలను వెల్లడిస్తూ శనివారం బీజేపీ తలపెట్టిన నిరుద్యోగ మార్చ్ సాయంత్రం 4 గంటలకు కేయూసీ నుండి ప్రారంభ మై హన్మకొండ అంబేద్కర్ జంక్షన్ వరకు ముగుస్తుంది. ఈ ర్యాలీ దృష్ట్యా నగరం లో పలు ట్రాఫిక్‌మళ్లింపు ఆంక్షలు సాయంత్రం 3గంటల నుండి రాత్రి 8 గంటల వరకు విధించడమైందన్నారు. కరీంనగర్ నుండి హనుమకొండ వరంగల్ వైపు వెళ్లే వాహనాలు కేయూసీ క్రాస్ రోడ్డు నుండి, పెగడపల్లి డబ్బాలు, పెద్దమ్మ గడ్డ ములుగు రోడ్డు మీదుగా హనుమకొండ బస్టాండు, వరంగల్ కు చేరుకోవాలని, కరీంనగర్ నుండి కాజీపేట వైపుకు వెళ్లే వాహనాలు కేయుసి క్రాస్ రోడ్డు నుండి సెయింట్ పీటర్స్ స్కూల్, అంబేద్కర్ భవన్, సుబేదారిగుండా కాజీపేటకు వెళ్ళవలెను. వరంగల్ నుండి కాజీపేట వెళ్లే వాహనాలు ములుగురోడ్డు హన్మకొండ చౌరస్తా, అశోక జంక్షన్, హన్మకొండ బస్టాండ్, కాళోజీజంక్షన్ ద్వారా కాజీపేట చేరుకోవలెను మరియు కరీంనగర్ వైపు వెళ్లే వాహనాలు ములుగు రోడ్డు, పెద్దమ్మ గడ్డ, పెగడపల్లి డబ్బాలు, కేయుసి క్రాస్‌రోడ్డు గుండా కరీంనగర్ వైపు వెళ్ళవలెను. కాజీపేట మరియు సుబేదారి నుండి హన్మకొండ, వరంగల్, కరీంనగర్ వచ్చే వాహనాలు కాళోజి జంక్షన్ మీదుగా బాలసముద్రం హన్మకొండ బస్టాండ్ జంక్షన్, అశోక జంక్షన్, ములుగు రోడ్డు మీదుగా వరంగల్ కు వెళ్ళవలెను, పెద్దమ్మ గడ్డ, పెగడపల్లి డబ్బాలు, కేయుసి క్రాస్ రోడ్డు నుండి కరీంనగర్ వెళ్ళవలెను.

పల్లె పల్లెకు కాంగ్రెస్ : దొంతి మాధవరెడ్డి



నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని పిట్టకాయల బోడుతండా, నాజీ తండ, మత్తడి తండ మీదుగా, సాయిరెడ్డిపల్లి, లావుడ్యతండా, పత్తిపాక గ్రామాలలో నర్సంపేట మాజీ శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి అధ్వర్యంలో సాగుతున్న పల్లెపల్లెకు కాంగ్రెస్, గడప గడపకు మాధవరెడ్డి హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా దొంతి మాధవరెడ్డికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో జరిగిన పాదయాత్రలో ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఒకేసారి 2 లక్షలు రైతు రుణమాఫీ చేస్తుందని, రైతుబంధు ఎకరాకు రూ.15 వేలకు పెంచుతుందని,నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, భూమి లేని ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని,.ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా 5 లక్షల వైద్య సహాయం చేస్తామన్నారు.

రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఇందిరమ్మ రాజ్యాన్నితెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్.అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తానాజీ వాకాడే అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లాలో కాశీబుగ్గ సర్కిల్ ఏరియాలో అంబేద్కర్ విగ్రహానికి స్థానిక శాసనసభ్యులునన్నపునేని నరేందర్, అదనపు కలెక్టర్‌లు అశ్విని తానాజీ వాకా డే, శ్రీవత్స, వివిధ కుల సంఘాల పెద్దలు, టీఎన్జీఎస్ నాయకులుతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం కాశిబుగ్గ ఏరి యాలో గల డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను జిల్లా సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కులసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారుల సమక్షంలో అదనపు కలెక్టర్‌లు జ్యోతిప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. ముందుగా అంబేద్కర్ కులసంఘ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని వారి మాటల ద్వారా విన్న అనంతరం అదనపు కలెక్టర్ లోకల్ తానాజీ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మేధావి, సంఘసంస్కర్త ,భారత రాజ్యాంగ నిర్మాత, లోకం గర్వించదగ్గ వ్యక్తి, సమాజానికి ఎంతో మేలు చేసిన వ్యక్తి అని అలాంటి వ్యక్తి జన్మదినాన్ని జరుపుకోవడంలో ఆనందంగా ఉందని చెప్పారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా పనిచేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, భారతీయులు సార్వజనీన వయోజన ఓటుహక్కును పొందటంలో కీలకపాత్ర పోషించారన్నారు. అదనపు కలెక్టర్ శ్రీవత్సకోట మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తిదాయకంగా ఆయన బాటలో మనం నడవాలని అన్నారు. ఎందరో సంఘసంస్కర్తలను మన స్మరించుకుంటూ ఉంటున్నామని మన రాష్ట్ర ప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అంతపెద్ద విగ్రహం భారత దేశంలో ఎక్కడా లేదన్నారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు ఆరూరికుమార్, ఎమ్మెర్పీ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్, విజయ్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకై ప్రతీ ఒక్కరు ఉద్యమించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య



నవతెలంగాణ-హనుమకొండ

భారత దేశం కన్న ముద్దుబిడ్డ, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా అన్ని దళిత సంఘాలు, రాజకీయ పార్టీలు అత్యంత ఘనంగా దండలు వేసిదండాలు పెట్టి చేతులు దులుపుకోవడం కాదని, అంతటి తోటి బాధ్యత అయిపోయినట్టు భావించరాదని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితం భారత ప్రజలందరి కోసం ఎన్నోఅవమానాలు, త్యాగాలుభరించి ఉన్నత చదువులు చదివి, భారత సామాజిక వ్యవస్థలో అనేక ప్రత్యక్ష పోరాటాలలో చెరువుల్లో నీళ్ల తాగడానికి, దేవాలయంలో దేవుడిని పూజించుకోవడానికి, దళితులు, శూద్ర జాతులందరికీ హక్కు ఉందని ప్రత్యక్ష పోరాటాల ద్వారా, ఆ హక్కును సాధించడం జరిగిందని శుక్రవారం హనుమకొండలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జరిగిన జయంతి సభలో టీ.ఉప్పలయ్య ప్రధానో ఉపన్యాసం చేశారు. సిఐటియు, కెవిపిఎస్, టీజీఎస్, ఐద్వా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి సభను నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా టి ఉప్పలయ్య మాట్లాడుతూ దేశంలో ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడిచే కేంద్ర ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దుచేసి, దానిస్థానంలో ప్రాచీనకాలం నాటి మనుధర్మశాస్త్రాన్ని భారతరాజ్యాంగంగా తీసుకురావాలని, అందుకు హిందూ రాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలని, బిజెపి ప్రభుత్వం ఉందని ప్రజా సంపద, ప్రభుత్వ సంపదతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలన్నీ తన రాష్ట్ర దోపిడివర్గాలైన అంబా నీ ఆదానీలకు దోచిపెట్టడానికి పూనుకుంటుందని విమర్శించారు. హిందుత్వ మనుధర్మశాస్త్రంలో కు ల, మత అసమానతలతో కూడినవర్ణాశ్రమాలు ధర్మాలు పాటించాలని ఏ కులంలో పుట్టిన వాడు, ఆ కులవత్తులనే ఆచరింపజేసే, ఫాసిస్టు విధానాన్ని తీసుకురావాలని బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు కుట్రలు పలుతున్నారని విమర్శించారు. కావున ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరుడు, అంబేద్కర్ ఆశయ సాధకులు, దళిత సంఘాలు, రాజకీయ పార్టీలు రాజకీయాలు, అధికారం కోసం కాకుండా, నిజాయితీగా భారత రాజ్యాంగాన్ని రక్షిస్తూ, అంబేద్కర్ ఆశయ సాధనకు నిరంతరం కషి చేయాలని, అందుకు కార్మిక కర్షకులు, అన్ని తరగతుల ప్రజలు సామాజికవర్గ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీజీఎస్ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ వీరన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి లచ్చుల్ దీప, సిఐటియు నాయకులు కుక్కమూడి రవీందర్, భానోత్ వెంకన్న, వల్లెపు రాజు, లింగమూర్తి, కొమురెల్లి, జగను రాజేష్, నాయకులు, జయశ్రీ, మంజుల, పద్మరమ,ప్రసన్నకేవీపీఎస్‌నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేట్ ఆఫీసులకు ధీటుగా కమ్యూనిటీ భవనాలు : దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ ఆఫీసులకు ధీటుగా కమ్యూనిటీ హాల్స్ ని నిర్మిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హన్మకొండలోని ఏనుగుల గడ్డలో నిర్మించిన భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ మాల కులస్తుల కమ్యూనిటీహాల్‌నుముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినతర్వాత దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మాల కులస్తుల కమ్యూనిటీ హాల్ నీ ప్రారంభించడం శుభసూచకం అని కొనియాడారు కార్పొరేట్ ఆఫీసులకు దీటుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తుందన్నారు. కమ్యూనిటీ హాల్ లో తన వేతనం నుండి కొంత వెచ్చించి ఫర్నిచర్, లైబ్రరీకి బుక్స్ సమకూరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చీకటి శారద ఆనంద్, బైరి లక్ష్మీ, వేముల శ్రీనివాస్, కులసంఘం నాయకులు పాల్గొన్నారు.

గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారు సర్వేనెంబర్ 633 లో గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులందరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెద్దకోడెపాక శివారులో గుడిసెలు వేసుకొని శుక్రవారం 100 రోజులు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని గుడిసెవాసులందరూ కుటుంబ సభ్యులతో కలిసి గుడిసెలలో వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని హామీలు ఇచ్చి, ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చలేదని మండిపడ్డారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడంతో సిపిఐ ఆధ్వర్యంలో నిరుపేదలతో కలిసి ప్రభుత్వ భూములను గుర్తించి గుడిసెలు వేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లనిర్మాణం చేపట్టే వరకు ఈ ఉద్యమం ఆగేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల సిపిఐ మండల కార్యదర్శి దుప్పటి సాంబయ్య, ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బోట్ల ప్రభాకర్, బత్తిని సదానందం, అనుకారి అశోక్, అరికిళ్ల దేవయ్య, మారపల్లి క్రాంతి కుమార్, సాంబయ్య, రాములు, రాజమణి, రమ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిన ప్రజలు

నవతెలంగాణ-రాయపర్తి

జగమెరిగిన మేధావి, భారత రాజ్యాంగ రూపకర్త, దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయం తిని పురస్కరించుకొని అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్ నడి ఒడ్డున రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఏర్పాటు చేశారు. శుక్రవారం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించగా మండల ఇంచార్జ్ డిపిఓ కల్పన ఆధ్వర్యంలో మండలానికి చెందిన సుమారు 60 మంది ఎస్సి ప్రజా ప్రతినిధులు, నాయకులు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిన బస్సులో హైదరాబాద్ కు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపీడీఓ కిషన్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బేట బాబు, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ ఉష్మాన్ పాల్గొన్నారు.

కిరాణం షాపులో చోరీ

నవతెలంగాణ-చెన్నారావుపేట

కిరాణా షాపు తాళం పగులగొట్టి నగదు ఎత్తుకెళ్లిన సంఘటన చెన్నారావుపేట మండల పరిధిలో జాగతి విద్యానికేతన్ పాఠశాల సమీపంలో శుక్రవారం ఉదయం వెలుగులోకి వచ్చింది.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారి పక్కనే పాతముగ్దుంపురంకు చెందిన ననుమాస వీరస్వామి కిరాణాషాపు నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. గురువారం రాత్రి షాప్ మూసి ఇంటికి వెళ్ళాడు.శుక్రవారం ఉదయం షాప్ ఓపెన్ చేద్దామని వచ్చి చూడగా తాళం పగులకొట్టి ఉండడంతో గల్లాపెట్టే లో ఉన్న రూ.4వేలు టీవీ సెట్ అప్ బాక్స్ పోయినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. గురువారం అర్ధరాత్రి ఒంటిగంట సమయాన ఈ దొంగతనం జరిగినట్లు దొంగతనం చేసిన వ్యక్తి ఫోటోలు సిసి కెమెరాలో రికార్డు అయినాయి.నెక్కొండ సిఐ హతీరాం సంఘటన స్థలానికి వచ్చి బాధితుల నుండి వివరాలు అడిగి తెలుసుకుని ఆధారాలు సేకరించారు. ననుమాస రాజు కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కి ఘన నివాళి



నవతెలంగాణ-మట్టెవాడ

డాక్టర్ బాబాసాహెబ్ 132వ జయంతి వేడుకలను సిఐటియు రంగసాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. ఆర్టిఏ జంక్షన్ లో రంగసాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో చేసిన కార్యక్రమంలో సిఐటియు వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు, మాలోతు సాగర్, ముక్కెర రామస్వామి లు అతిథిలుగా పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం 9 సంవత్సరంలో దేశాన్ని పాలిస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్ విధానాలతో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతుందని ఇది దేశ అభివృద్ధికి గొడ్డలి పెట్టు లాంటిదని అన్నారు.

అంబేద్కర్ ఆశయాలు ఆలోచనలకు తగ్గట్లుగా రాజ్యాంగానికి విరుద్ధంగా పరిపాలనలు కొనసాగుతున్నాయని దీనిపై ఐక్యంగా కార్మికులు కర్షకులు ప్రజానీకం పోరాడాల్సిన అవసరం ఎంతో ఉందని వారు నొక్కి చెప్పారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులకు ముస్లింలకి క్రిస్టియన్లకి ఇతర మతస్థులకు ఏమాత్రం రక్షణ లేకుండా పోయిందని తెలంగాణలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటికీ వివిధ గ్రామాలలో దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని దళితులను చిన్నచూపు ఇప్పటికీ చూస్తూనే ఉన్నారని మండిపడ్డారు. మత సామరస్యం అనేది మచ్చుకైనా కనిపించడం లేదని అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ప్రతి ఒక్కరు ఉద్యమంలో పాల్గొని పాలకులకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు ఏరియా కార్యదర్శి గానేపాక ఓదేలు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి దుర్గయ్య, ఐద్వా మహిళా సంఘ ఏరియా కార్యదర్శి మాలోతు ప్రత్యూష, అధ్యక్షురాలు జ్యోతి, సోషల్ మీడియా కార్యదర్శి చందు, కెవిపిఎస్ ఏరియా కార్యదర్శి ఉసిల్లా కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రాధిక రిజ్వాన సుందరయ్య ఆటో యూనియన్ అధ్యక్షులు మొగుళ్ల అనిల్, బాబురావు, సుందరయ్య భవన నిర్మాణ అధ్యక్షులు పెద్దరాజు ప్రకాష్ బొంత తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను సమాధి చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈరోజు మూడు గంటలకు హనుమకొండలోని చౌరస్తాలో గల జీవన్ లాల్ కాంప్లెక్స్ కూడలిలో ఆల్,షాప్ షాపింగ్ మాల్స్‌వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అం బేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి హాజరై మాట్లాడుతూ అణగారిన వర్గాలు ముఖ్యంగా కార్మిక వర్గాలు కార్మిక సామాజిక దోపిడికి గురవుతూ ఉండటంపై అంబేద్కర్ ఆవేదన చెందారన్నారు. కుల నిర్మూళన కోసం అంబేద్కర్ పనిచేస్తే అందుకు భిన్నంగా ఆర్ఎస్ఎస్ మతోన్మాద బీజేపీ చాతుర్వర్ణ వ్యవస్థను కోరుకున్నదన్నారు. దళిత,గిరిజన మహిళల వెనుకబడిన తరగతులపై నిరంతరం దాడులు జరుగుతూనే ఉన్నాయి కులం పేరుతో మతాల పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారన్నారు. తినే తిండి పై కట్టే బట్టలపై ఆధిపత్యం చేస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని లౌకిక విలువలకు తూట్లు పొడిచే మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఓట్లకోసం సీట్ల కోసం అంబేద్కర్‌ను తన వాడంటూ బీజేపీ సొంతం చేసుకుంటుందని ప్రజల్ని నమ్మించడానికి నాటకాలు ఆడుతున్నారని పేర్కొన్నారు. మరోవైపు అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి మూలస్తంభాలైన సమానత్వం, ప్రజాస్వామ్యం, లౌకతత్వం, సామాజిక న్యా యం పునాదులతో సహా ధ్వంసం చేసేందుకు ఆర్ఎస్ఎస్ మతోన్మాద బిజెపి బుల్డోజర్ రాజకీయాల నడిపిస్తున్నాయన్నారు. అంబేద్కర్ కార్మిక చట్టాల కోసం పోరాడి అనేక త్యాగాలతో సాధించుకున్న కార్మికుల చట్టాలను బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి పారిశ్రామికవేత్తలకు కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులను కట్టుబానిసలుగా మార్చేందుకు నిర్ణయాలు తీసుకుందని విమర్శించారు. మౌలిక వసతులు సహజ వనరులు జాతీయం కావాలని అంబేద్కర్ కాంక్షిస్తే బీజేపీ ప్రభుత్వం విహేత్మకంగా అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలు 100శాతం వాటాలను తెగనమ్ముతున్నారన్నారు.

కేంద్రంలోని బిజెపి విధానాలకు వ్యతిరేకించేందుకు పోరాటాలకు ఉధతం కావాలని సామాజిక వర్గ పోరాటాలను మమేకం చేయాలని ఇదే అంబేద్కర్కి ఇచ్చే నిజమైన నివాళులన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గండు సత్యం, తెలంగాణ ఆల్ షాప్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్, ప్రధాన కార్యదర్శి వైనాల మహేందర్, జి.ఎం.పి.ఎస్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, హొటల్ సంఘం, డి.భద్రయ్య, తలకోనకుమార్, నీరజ, అరుణ, డీ.కారుణ్య, ఆర్.సదానందం, శివ, అనిల్ రాజు సతీష్, షాప్ గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలు కార్మికులు ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన సమావేశంలో రాగుల రమేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ పేరుతో పౌరులు ప్రాథమిక హక్కులు లేకుండా చేస్తున్నారని విమర్శించారు భారత గణతంత్ర లౌకిక దేశంలో కులం, మతం పేరుతో పరిపాలన సాగిస్తూ దళితులు మైనార్టీల మీద దాడులు చేస్తున్నారని ఆయన విమర్శించారు రాజ్యాంగ విలువల కోసం మరో స్వాతంత్ర పోరాటం చేయాలని రమేష్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు యాస బాబు, నవనీత మున్నంగి రఘు, మూర్తి రాజు, భరత్, దేవయ్య, లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని మామిండ్ల వీరయ్యపల్లి గ్రామపంచాయతీ ఆవరణంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ ఊరటి అమరేందర్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి గ్రామ పంచాయతీ ఆవరణంలో చలివేంద్రం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ వార్డుసభ్యులు అడ్డగట్ల స్వరూప, గోనే రవి, మామిండ్ల రజిత, క్లస్టర్ బాధ్యుడు మామిళ్ళ మోహన్‌రెడ్డి, మాజీఉపసర్పంచ్ రాజిరెడ్డి, ఎరుకల సంపత్, కొముర య్య, అశోక్, సూరయ్య రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి సుధాకర్, అంగన్వాడి టీచర్ నిర్మల, ఆశ వర్కర్ జయ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరిలో ...

పర్వతగిరి : వేసవి కాలం దష్ట్యా ప్రజల,బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని చింతనెక్కొండ సర్పంచ్ గటిక సుష్మామహేశ్ అన్నారు.గ్రామంలో శుక్రవారం చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవేందర్, పంచాయితీ కార్యదర్శి సరిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-నర్సంపేట

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జీవితం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో బీఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకల్లో హాజరైయ్యారు. ఆయన విగ్రహానికి ఎమ్మెల్యేతో పాటు పలు సంఘాల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా మాట్లాడారు. అంబేద్కర్ దేశం గర్వించదగిన మహోన్నత వ్యక్తి అన్నారు. భారత రాజ్యాంగం రచించడమే కాదు ఈ దేశంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికై పోరాడి మేల్పొలారని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం అంబేద్కర్ అందించిన స్ఫూర్తితో దళిత బంధు పథకం ప్రవేశ పెట్టిందన్నారు. సీఎం కేసీఆర్ దేశంలో ఏరాష్ట్రం ఇవ్వని గౌరవాన్ని ఇచ్చారని తెలిపారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి అత్యంత సమున్నత స్థాయిలో గౌరవించారని తెలిపారు.నర్సంపేటలో అంబేద్కర్ సెంటర్‌లో రూ.10 లక్షలతో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో సీ.శ్రీనివాసులు, తహశీల్దార్ వీ.రాంమూర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్, మాజీ సర్పంచ్ నల్లా మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, లెక్కల విద్యాసాగర్ రెడ్డి వివిధ వార్డు కౌన్సిలర్‌లు, దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ గద్దల వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంటెండ్ పీ.గోపాల్, దళిత సంఘాల జేఏసీ కో-కన్వీనర్ కల్లెపెల్లి ప్రణయదీప్ మాదిగ, గుంటి వీరప్రకాష్, గునికంటి ఈశ్వర్, ఎస్సీ సెల్ పట్టణాధ్యక్షులు కొమ్ముక కర్ణాకర్, ఎంఆర్‌పీఎస్ టీఎస్ నాయకులు మైసి శోభన్, ఎంఆర్‌పీఎస్ నాయకులు రాజశేఖర్, ఆరెపెల్లి బాబు,మారపెల్లి అశోక్, కొమ్ముల నవీన్, పూలే అంబేద్కర్ సంఘం నాయకులు పడిశాల స్వామి, స్వేరోస్ చింతల సదానందం, గాదె ఇసాక్, మహిళ సంఘం నాయకురాలు గొర్రె రాధ, వేల్పులు సునీత, నూనె స్వరూప, గుంటి ప్రమీల, దళిత ప్రజా సంఘాల కో-కన్వీనర్లు, సలహాదారులు కోటడేవిడ్, బోయిని నారాయణ, శ్రీకాంత్, బానాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకై ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించి మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని ప్రవేశపెట్టాలని కుట్రలు చేస్తుందన్నారు. రాజ్యాంగ రక్షణకై యువతరం ఏకమై తిప్పికొట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్, గుజ్జుల ఉమా, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీద బాలకృష్ణ, కందికొండ రాజు, గుజ్జుల వెంకన్న, ఇప్ప సతీష్, నాయకులు సింగారపు బాబు, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, తాళ్లపెల్లి ప్రవళిక, ఉదయగిరి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సామాజిక విప్లకారుడని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి వేడుకల్లో అయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ దేశంలోని కుల, మత సామాజిక సమస్యలను పూర్తిగా అధ్యయనం చేసి రాజ్యాంగం ద్వారా పేద ప్రజానికానికి హక్కులు కల్పించారన్నారు.అగ్రకుల ఆధిపత్యాన్ని నాడే ఎదురించి నిమ్న జాతుల విముక్తికై ఉద్యమించారని కొనియాడారు. నేడు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేద ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న రైతు, కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందన్నారు. ప్రభుత్వ రంగాలను అప్పనంగా అమ్మకం చేసి దేశ సంపదను కొల్లగొడుతుందని దుయ్యపట్టారు. ఇలాంటి తరణంలో పేద ప్రజానీకం ఏకమై మతోన్మాద బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పినప్పుడే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా నాయకులు భాస్కర్, మొగిళి, ఎస్‌కే.అన్వర్, సారయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : బడుగు బలహీన, దళిత వర్గాల అభ్యున్నతి ఆకాంక్షించిన బహుజనుల బాంధవుడు భారత రాజ్యాంగనిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఎంసీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహంవద్ద ఎంసీపీఐ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ కు పూలమాలలు వేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాగేల్లి కొమురయ్య,జిల్లా కమిటీ సభ్యులు ఎల్లబోయిన రాజు, డివిజన్ కమిటీ సభ్యులు తడుక కౌసల్య, నాగెల్లి భాస్కర్, గటికే మొగిలి తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు అనిరాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జన్మదిన వేడుకలను ఎమ్మార్పీఎస్, డి.ఎస్.పి మండల నాయకులు ఆధ్వర్యంలో మండల పరిధిలో చెన్నారావుపేట, పాపయ్యపేట గ్రామాలలో శుక్రవారం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ మేకల సదయ్య, బీఎస్పీ మండల అధ్యక్షుడు అల్వాల శ్రీనివాస్, సర్పంచ్ కుండే మల్లయ్య , జెడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, మాజీ జెడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, మండల యువ నాయకుడు కృష్ణ చైతన్య రెడ్డి, వనపర్తి మల్లయ్యలు రాజ్యాంగ నిర్మాత చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్య, వార్డ్ మెంబర్ రసమల్ల సతీష్, జున్నుతుల మహేందర్‌రెడ్డి, డీఎస్పీ డివిజన్ నాయకులు దబ్బేట శ్రీనివాస్, దప్పు కళా బృందం కళాకారులు నాయకులు పాల్గొన్నారు.

భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్క ర్ ప్రపంచ మేధావి, గొప్ప సంఘసంస్కర్త అని లింగాపురం సర్పంచ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ అన్నారు.బాబా సాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘణంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ తప్పేట రమేష్ మా ట్లాడుతూ అంబేద్కర్ భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారనీ మరియు భార త రాజ్యంగం రచించి ప్రపంచ దేశాలు గర్వపడేలా చేశారని అంబేద్కర్ ప్రముఖ న్యాయవాదిగా,ఆర్థికవేత్తగా, సంఘ సంస్కర్తగా పనిచేసి ప్రపంచానికి జ్ఞానాన్ని అందించి అంటరానితనం రూపుమాపడానికి కృషి చేశాడని భారత రాజ్యంగ పరిషత్ సభ్యునిగా మొట్ట మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పని చేసి దేశానికి ఎన్నోగొప్ప సేవలందించారన్నారు.

అంబేద్కర్ దేశానికి చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం అంబేద్కర్ మరణానంతరం 'భారతరత్న' అవార్డును అందించిందని అ న్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తప్పేట సందీప్,మడిగొండ చంద్రమౌళి,మైదం అనిల్, నమిండ్ల నర్సయ్య, బొక్కల అనిల్, తప్పేట వెంకటేశ్వర్లు,మండల యువ నాయకులు తప్పేట అఖిల్, తప్పేట కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జన్మదిన సందర్భంగా సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ అంబేద్కర్ దేశం ప్రపంచ మేధావి ఉన్నత విద్యను అభ్యసించి అనేక కార్మిక చట్టాలు రూపొందించారన్నారు. నేడున్న పాలకులు కార్పొరేట్లకు అనుకూలంగా మారుస్తున్నారని దుయ్యబట్టారు. దేశంలో మతోన్మాదం పెంచుతూ దళితులు మైనార్టీలపై దాడులు నిర్వహిస్తున్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగా కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలుపరచుకుని ముందుకు సాగాలన్నారు. సీపీఎం మండల కార్యదర్శి ఈదునూరి వెంకన్న మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ఇంకా వివక్షుల కొనసాగుతున్నాయని అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పకడ్బందీగా అమలు జరిగితే సమాజ స్థాపన సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులపై కపట ప్రేమను ప్రదర్శిస్తూ ఓట్లు దండుకోవడం సర్వసాధారణమైపోయింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిఐటియు నాయకులు రాఘవ సాయిలు మదర్ దళిత కవి మందుల పరమాత్మ టిఎంఆర్పిఎస్ వడ్డారి కుమార్ వీరస్వామి వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మైనార్టీ నాయకులు ఎస్కె.లాలు క్రాంతి నగేష్ సైసు. పున్నం పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన చిన్న పిల్లలు

మండల కేంద్రంలో తల్లిదండ్రుల ప్రమేయం లేకుండా తాము పోగేసుకున్న రూపాయి రూపాయి కలిపి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. నేటి బాలలు రేపటి భావి భారత పౌరులు అని మండల ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో గోపగాని సంజయ్, రిక్కీ , తేజస్,భువన, రశ్మిత, సహస్ర, నిస్సి, శ్రీఅన్షిత, సిరి పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో...

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత ఆర్థిక వేత జ్ఞాన సంపన్నులు సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం సమసమాజ నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ, జయంతిని నెక్కొండ మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కనుకుల దేవపాల మైదం యాకయ్య తనుకుల సరిత, కుస లలిత, సింగం వెంకటలక్ష్మి, ఎండి అఫ్జల్, నీరటి రజిత , ఏడ రాధిక, కడగండ్ల యాకయ్య, ఐలయ్య, ముడుసు లక్ష్మి, నరసింహస్వామి, మనసు పద్మ, సావిత్రి, రఫియా, ఫయాజ్, చింత శీను, దబ్బెట వీరన్న, మీరా, జమున, ఇమాంబి తదితరులు పాల్గొన్నారు.

సంగెం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల కోసం చేసిన సేవలను దష్టిలో పెట్టుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలని పరకాల శాసనసభ్యులు చల్లాధర్మారెడ్డి అన్నారు. మండ లంలోని ఎల్గూర్‌రంగంపేట గ్రామ ప్రధాన కూడలిలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించి పాలాభిషేకం చేసి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ చేసిన సేవలు విశిష్టమైనవని అన్నారు. మనమంతా అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆ మహానుభావుడి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు.కుల నిర్మూలన కోసం అంబేద్కర్ ఎంతో కషి చేశాడన్నారు. ఈ రోజు మనం ఈ ప్రజాస్వామ్యాన్ని అనుభవిస్తున్నామంటే ఆ పుణ్యం అంబేద్కర్ దేనని అన్నారు.

మండల కేంద్రంలో బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందగట్ల కళావతి, జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ కందగట్ల నరహరి,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పూలుగు సాగర్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు,స్థానిక సర్పంచ్ పోతుల ప్రభాకర్, ఎంపీటీసీ జనగాం పద్మ శ్రీనివాస్, సంగెం సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో....

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి ఆధ్వర్యంలో మండలంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ప్రజలకు పండ్లు,స్వీట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి రహమతుల్లా, జక్క చేరాలు, రంగరాజు కృష్ణ, సపావట్ మహేందర్, నరహరి సమ్మిరెడ్డి, తక్కళ్లపల్లి వెంక టేశ్వరరావు, ప్రకాష్ బాదావత్ రాజన్, రంగరాజు ప్రభాకర్, భయాగోని ఎల్ల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం మండలం లోని ఆయా గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండలం లోని చింతనెక్కొండలో సర్పంచ్ గటిక సుష్మ మహేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవేందర్, మాజీ ఎంపీటీసీ శ్రీధర్, అంబేద్కర్ సంఘము గౌరవ అధ్యక్షులు దబ్బేట యాలాద్రి,అధ్యక్షులు శ్రీధర్ ఉపాధ్యక్షులు నవీన్, ప్రధాన కార్యదర్శి జీడీ ప్రసాద్, సమధ్యక్షులు జీడి వలరాజు, సంకినేని నరేష్, యూత్ సభ్యులు కరుణాకర్, విష్ణు, రవి, అన్వేష్,బన్నీమంట కిరణ్,జాశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.అలాగే మండలంలోని వడ్లకొండలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు అమడ గాని రాజు యాదవ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మండలంలోని ఏనుగల్ లో సర్పంచ్ ధంషెట్టి సంధ్యారాణి ఆధ్వర్యం లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం బీ ఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షుడు గూడ నరేందర్ వర్మ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు టీ షర్టులు పంపిణీ చేశారు.మండల కేంద్రంలోని అల్లూరి సీతారామరాజు సెంటర్‌లో అల్లూరి యూత్ ఆధ్వర్యం లో స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వరరావు అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ లు,ఎంపిటిసి లు,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు.14వ డివిజన్ ఎస్ఆర్‌నగర్‌లో కేసీఆర్ యువసేన వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొమ్ము కుమారస్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెట్ట నరేష్ ఈశ్వ ర జేందర్, కొత్తపల్లి చంద్రమౌళి, కట్ల నాగరాజు, రమేష్ రెడ్డి, భరత్, వినయ్, నరస్సిహ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో....



బహుజన సమాజ్ పార్టీ వరంగల్ తూర్పు మహిళా విభాగం కన్వీనర్ పోతునూరి మౌనిక ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్పి శ్రేణులు ఓసిటి గ్రౌండ్ నుండి కాశిబుగ్గ మీదగా గోపాల స్వామి గుడి లోని పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మౌనిక మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేది ఒక్క బీఎస్పీ పార్టీ మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో బి ఎస్ పి జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్, తూర్పు అధ్యక్షుడు జన్ను భరత్, నాయకులు పుష్పలత, సోమలక్ష్మి, నీలిమ, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో....

గ్రేటర్ వరంగల్ 19, 20వ డివిజన్ ల కార్పొరేటర్లు ఓని స్వర్ణలత భాస్కర్, గుండేటి నరేంద్ర కుమార్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను కాశిబుగ్గలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు స్వర్ణలత భాస్కర్, గుండేటి నరేంద్ర కుమార్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, నాయకులు గోరంట్ల మనోహర్, దుబ్బ శ్రీనివాస్, వేముల నాగరాజు, ఇక్బాల్, సోనిబాబు, పవన్, సురేష్, గోపి, రంజిత్, మోహన్, కిరణ్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

వరంగల్ కూరగాయల మార్కెట్ వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పీసీసీ నాయకులు మీసాల ప్రకాష్, నల్గొండ రమేష్ లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కరాటే ప్రభాకర్, కూచన రవీందర్, నర్మెట్ట చిన్న, ఎర్రం కమల్, పోలేపాక విశాల్, అనిల్, దాసరి రాజేష్, బత్తుల వినోద్, బొట్ల ప్రసాద్, పుష్ప, నర్సయ్య, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు అని మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి తెలిపారు. అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ప్రతి ఒక్క పౌరునికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న, దేశ రాజ్యాంగ నిర్మాత, దేశంలో ఓటు హక్కు కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నానబోయిన రాజారాం, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, పాలెపు రాజేశ్వరరావు, కొత్తపల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇంచార్జ్ గందే శ్రీనివాస్ గుప్తా, ఉప సర్పంచ్ దాసరి లతా నాగేశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని గ్రామ గ్రామాన అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఎంతోఘనంగా నిర్వహించి సంబరాలను జరుపుకున్నారు. ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ కార్యాలయాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను గురించి కొనియాడారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైనాల అశోక్, చర్ల శివారెడ్డి, పెంతల కొమరారెడ్డి, సంపత్ రెడ్డి, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో, తహశీల్దార్ కార్యాలయంలో, గ్రామపంచాయతీ కార్యాలయంలో, ఇతర కార్యాలయాల్లో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులను అర్పించారు.

రాయపర్తి : భారత రాజ్యాంగ నిర్మాత, దేశ భవిష్యత్తుకు దిశా నిర్దేశం చూపిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బిఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో ఐత మల్లేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీఎస్సీఎస్ మాజీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, డీపీఓ కల్పన, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, తహశీల్దార్ సత్యనారాయణ, ఎస్సై బండారి రాజు, దళితరత్న అవార్డ్ గ్రహీత ఐత యాకయ్య పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గన్నారంలో డాక్టర్ గన్నపురెడ్డి శ్రీరామ్ రెడ్డి అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించగా గ్రామ సర్పంచ్ కుక్కల భాస్కర్, సాంబశివ, వెంకటచారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాదిగ జేఏ సి ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ బరిగెల బాబు మాదిగ, సామాజిక కార్యకర్త వశపాక సుధాకర్ ఆధ్వర్యంలో తిర్మాలయపల్లి గ్రామంలో జయంతి సందర్భంగా సమావేశం నిర్వహించగా ఎంపీపీతో పాటు ప్రముఖులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించగా గ్రామ సర్పంచ్ గజ్జవెల్లి అనంతప్రసాద్, బండి ఎల్లగౌడ్, తదితరులు పాల్గొన్నారు. కొండూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించగా గ్రామ సర్పంచ్ కర్ర సరిత రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ చిర్ర ఉపేంద్ర, పెండ్లి రవీందర్, బాబు, సంతోష్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ని వాళులర్పించారు. దీంతోపాటు మైలారం, ఉకల్, పెర్కవేడు, వివిధ గ్రామాల్లో బ డుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ జయంతిని వేడుకగా నిర్వహించారు.

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో...

ఎన్జీవోస్ కాలనీ : వడ్డేపల్లి లో గల పింగిలి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో గురువారం రోజున పూలమాలవేసి ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన భారతదేశంలో పుట్టడమే మన అదష్టం అన్నారు అంబేద్కర్ ఒక మేధావిగా మరియు భారత రాజ్యాంగ నిర్మాత గా పేరు గడించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని, సమాజంలో నెలకొన్న ఆర్థిక, సామాజిక అసమానతలను తొలగించుటకు నిరంతరం పాటుపడిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని ఆయన అన్నారు. సమైక్య రాష్ట్రం నుండి తెలంగాణ ఏర్పాటు అనేది కూడా అంబేద్కర్ దూర దృష్టి ఫలితమే అని అన్నారు.

ప్రపంచంలోకెల్లా గొప్ప రాజ్యాంగాన్ని రచించి భారత ప్రజాస్వామ్యిక వ్యవస్థకు గట్టి పునాదులు వేసిన మహా మేధావి అంబేద్కర్ అని, నేటి విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని ఆకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పార్వతి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ సుమలత, డాక్టర్ స్నేహలత, డాక్టర్ రజిత, డాక్టర్ శ్యామల, డాక్టర్ రజిత, ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ డాక్టర్ కల్పన, కోఆర్డినేటర్ రాధిక, రాజశ్రీ, విజయ కిరణ్ హెడ్ డాక్టర్ భవాని, డాక్టర్ కుమారస్వామి ఇతర అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

















నవతెలంగాణ





5

హనుమకొండ, వరంగల్

శనివారం 15 ఏప్రిల్ 2023



వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు





నవతెలంగాణ-హన్మకొండ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 132వ జయంతిని కేవీపీఎస్ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేవీపీఎస్ బృందం 30 బైకులతో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా పరిగణించి కేవీపీఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత ఐదురోజులుగా జిల్లా వ్యాప్తంగా బైక్ యాత్ర చేపట్టినట్లు ఈ యాత్రలో దళితుల స్థితిగతులను ప్రత్యక్షంగా అధ్యయనం చేసినట్టు తెలిపారు. ఐదురోజుల కాలం నాటి ఇండ్లలో నివసిస్తూ దళితులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దళిత కాలనీలో డ్రైనేజీ, రోడ్లు, నీటి సమస్య ఉందని. ఎన్నికల వాగ్దానాలు ఇచ్చిన ప్రభుత్వాలు వాటిని నెరవేర్చడంలో విఫలమవుతున్నాయని దళితుల పరిస్థితి ఏమీ మారడం లేదని. ప్రభుత్వాలు ఎన్ని మారినా దళితులను పట్టించుకోవడం లేదు. దళితవాడలో కమ్యూనిటీ హాల్స్, అంబేద్కర్ భవనాలు అభివృద్ధికి నోచుకోవడంలేదు. ఉపయోగించడానికి వీలు లేకుండా ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేసి అంబేద్కర్ విజ్ఞాన కేంద్రాలుగా మార్చాలని, ప్రతి ఇంటికి దళిత బంధు, మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టివ్వాలని, అనేక ఇబ్బందులతో బ్రతికున్న దళితులను నేటి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన ఆర్ఎస్ఎస్ ఎజెండాలో భాగంగా అంటరానితనం, వివక్షతను చూపిస్తూ దళితులపై దాడులు చేయిస్తుందని. గుడిలోకి. బడిలోకి రాకుండా ఆంక్షలు విధిస్తూ. తినే ఆహారం మీద ఆంక్షలు విధిస్తూ దాడులు చేయిస్తుందని.అంబేద్కర్ రాసిన ఈ రాజ్యాంగాన్ని మార్చి దళితులకు రిజర్వేషన్లు లేకుండా చేయాలని చూస్తుందని అన్నారు. రాబోవుకాలంలో మనుస్మృతిని భారతరాజ్యాంగంగా ప్రవేశపెట్టి చాతుర్వర్ణ వ్యవస్థను అమలు చేసి దళితులను ఊరికి దూరంగ వెట్టి చాకిరి చేసే బానిసలుగా మార్చాలని చూస్తుందని రాజ్యాంగంలోని హక్కులను పరిరక్షించుట కు మనుధర్మాన్ని ప్రతిఘటించుటకు. అంబేద్కర్ ఆశయాలను సాధించుటకు దళితులందరూ ఏకం కావాలని. అందుకు కేవీపీఎస్ ముందుండి పోరాటం చేస్తుందని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, జిల్లా నాయకులు హర్షం రాంకీ, రేణిగుంట చందర్, సంపత్, పొట్లపల్లి రాజు, జడ రమేష్, బొట్ల కుమార్, సాయికృష్ణ, బొచ్చు ప్రభాకర్, మొగిలి, కనకం కావ్య శ్రీ, యుగేందర్, మామిడి నాగరాజు, రేణిగుంట సుమన్, జన్ను బాబు, కట్కూరి కిరణ, దినేష్, బోట్ల సారంగం, రజక సంఘం జిల్లా కార్యదర్శి కంచర్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో...

భారతదేశ పేద ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నింపిన మహనీయుడు గొప్ప వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఎస్ఎఫ్ఐ హ నుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు.శుక్రవారం రోజున అంబేద్కర్132వ జయంతి సందర్భంగా పబ్లిక్ గార్డెన్ దగ్గర వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మంద వికాస్,వినయ్,రూపేష్ నవీన్, మధు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ హన్మకొండలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అంబేద్కర్ స్మరించుకున్నారు.

శుక్రవారం ఎమ్మార్పీఎస్ టీఎస్ హన్మకొండ అంబేద్కర్ సెంటర్ లో దళిత దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి మహోన్నతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 132వ జయంతి సందర్భంగా వారి విగ్రహం నికి హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్ ఖన్నా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడ స్వామి మాదిగ దేవరకొండ సాధానందం బొచ్చు మొగిలి జిల్లా ఉపాధ్యక్షులు జన సంజీవ్ జిల్లా నాయకులు పొగుల రాకేష్ గోల్కొండ శ్రీనివాస్ హనుమకొండ జిల్లా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల సుదన్ కాజీపేట మండల అధ్యక్షులు కొడవటి తిరుపతి అనపర్తి వెంకన్న బండిపెల్లి రమేష్ గుండె శంకర్ బొక్కల వినయ్ మట్టి కార్తీక్ ఆరూరి రాజ్ కుమార్ కందుకూరి నాగరాజ్ గుండె కరుణాకర్ మస్కె చేరాలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ, జయంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల సంపత్ కుమార్, బచ్చు ఆనందం, కాసగోని అశోక్, తంగళ్ళపల్లి రమేష్, రాసూరి రాజేష్, పంజాల మధు, శ్రీపతి గోపి గౌడ్, పవన్, అజయ్, సాయి పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కషి చేయాలి : యూటీఎఫ్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలు, ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కషి చేయాలన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమ శేఖర్ అన్నారు. శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా ఫాతిమానగర్‌లోని పదవ తరగతి మూల్యాంకన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ వరంగల్ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏం సదాశివరెడ్డి, తాటికాయల కుమార్, పెండెం రాజు, బద్దం వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ రవీందర్ రాజు,కోశాధికారి సజన్ ప్రసాద రావు, జిల్లా కార్యదర్శులు నవీన్ కుమార్, సిహెచ్ లింగారావు, ఎంఎ రవూఫ్, ఆకుల శ్రీనివాస్, జయప్రకాష్ , తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళల హక్కుల కోసం పోరాడింది అంబేద్కరుడే : ఐద్వా

బిఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాంనగర్ సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఐద్వా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు జయశ్రీ, జిల్లా కార్యదర్శి దీప జిల్లా సహాయ కార్యదర్శి రమాదేవి గారు పాల్గొని పూల మాల వేసి ఘనంగా వారికి నివాళులు అర్పించారు. అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మన దేశ పౌరులందరికీ రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లనే ఇంత స్వేచ్ఛగా జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు. ఎన్నితరాలుమారినా కూడా అంబేద్కర్ ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంతే కాకుండా, తను గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. మహిళా హక్కులకోసం ఎంతో పోరాడి గెలిచిన త్యాగశీలి. ఇతర దేశాలు సైతం అంబేద్కర్ గారిని విశ్వ మేధావి అని, తను రచించిన రాజ్యాంగం చాలా గొప్పదని తెలియజేశారు. మన రాజ్యంగం కల్పించిన హక్కులని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందన్నారు.

అసమానతలు తొలిగిన నాడే అంబేద్కర్‌కు సార్థకత





హన్మకొండ జిల్లా కోర్టులో ఘనంగా అంబేద్కర్ జయంతి

హన్మకొండ జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగిడి శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు దయాన్ శ్రీనివాసన్ అధ్యక్షతన శుక్రవారం హన్మకొండ బార్ అసోసియేషన్‌లో అంబెద్కర్ 132వ జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ న్యాయవాది పులి సత్యనారాయణ మాట్లాడుతూ భారతదేశ సమాజం మూడు రాజ్యాంగాలను అనుభవించిందని మనువు రాజ్యాంగం, బ్రిటిష్ రాజ్యాంగం అంబెద్కర్ రాజ్యాంగాలను చూసామని ప్రస్తుత పాలకవర్గాలు అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించిపాటించడం, మనిషిని ప్రేమించడం వొదిలి ఆవును పూజించి పశువుల హక్కుల గూర్చి మాట్లాడుతూ మానవ హక్కుల గూర్చి మాట్లాడడం మరిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు భైరపాక జయాకర్, దుస్సజనార్ధన్, సీనియర్ న్యాయవాదులు జయశంకర్, మాతంగి రమేష్ బాబు, పులి సత్యనారాయణ, డేవిడ్, కరుణాకర్, వేముల రమేష్, రామగోని నర్సింహారావు, మాచర్ల పద్మలత గౌడ్, రవీందర్ నాయక్, శివప్రసాద్, సాయిని నరేందర్, చింతం ధనుంజయ్, బండి మొగిలి, కొత్త రవి, రాచకొండ ప్రవీణ్‌లు అంబేద్కర్ త్యాగం, గొప్పతనం గూర్చి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఉపారి శంకర్, జన్ను పద్మ, జె జె స్వామి, చింత నిఖిల్ కుమార్, దండు మోహన్, హన్మకొండ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరిలు మంద విజేందర్ పటేల్, అజ్మీరా కిరణ్ సింగ్, ఇందిరా విశాలి, చల్ల శ్రీనివాస్, ట్రెజరర్ ఆండాల్, కార్యనిర్వాహక సభ్యులు బొమ్మరాజు అనిల్, పాము శరత్ బాబు, అమ్ముల రజని, నునావత్ రమేష్, మంద శుభాష్, ముసిగుంపుల అంజయ్య, కె వి కె గుప్తా తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా: శుక్రవారం హనుమకొండలోని కుమార్‌పల్లి చేపల మార్కెట్, డబ్బాల చేపల అడ్డావద్ద తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గారి 132వ జయంతి కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్ ముదిరాజ్, జిల్లా సహాయ కార్యదర్శి నీల మల్లయ్య లు ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు , కుమారక్క, వెంగళ సమ్మక్క, సమ్మక్క, సురేందర్, స్వామి, చంద్రగిరి అనితాదేవి, మిట్టపల్లి ఉపేంద్ర, లాడే విజయ, పిట్టల సక్కమ్మ, ఇప్ప సుధీర్, బాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

భారతదేశ రాజ్యాంగ ప్రదాత అంబేద్కర్

ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆదర్శ లా కాలేజ్ హనుమకొండ యందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులు డాక్టర్ ప్రతిభా రాథోడ్ మాట్లాడుతూ ఈరోజు అంబేద్కర్ గారి 132వ జయంతిలో పాల్గొనే అవకాశం నాకు వచ్చిందంటే అది అంబేద్కర్ గారి కలం నుండి వెలువడిన రాజ్యాంగ రచన వలన సాధ్యమైంది అన్నారు భారతదేశ జనాభాలోని సగభాగం ఉన్న మహిళలకు ఓటు హక్కు విద్య హక్కు ఉద్యోగ హక్కు మరియు మహిళలకు పురుషులతో సమానమైన హక్కులు రావడం అంబేద్కర్ రాజ్యాంగ రచన వలన సాధ్యమైందని అన్నారు. విశిష్ట అతిథులు హాజరైన కొమురయ్య పెండ్యాల మాట్లాడుతూ ప్రపంచంలోని గొప్ప రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మానవతమూర్తి , దార్శనికుడు, విశ్వ మానవ మూర్తి కి వినమ్ర నివాళులర్పించడం నా అదష్టంగా భావిస్తున్నాను అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జిల్లా ఎస్.సి డిపార్టుమెంటు అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తౌటం రవీందర్, పులి రాజు, నాగపురి లలిత, నల్ల సత్యనారాయణ, పసుల యాక స్వామి, దేశిని మల్లయ్య, బొంత సారంగం, డివిజన్ అధ్యక్షులు తక్కలపల్లి మనోహర్, మహమ్మద్ జాఫర్, ఏ. శివాజీ, వల్లపు రమేష్, కొండా నాగరాజు, షేక్ అజ్గర్, గన్నారపు సంగీత్ కుమార్, పూరెల్ల రవికిరణ్, కొండుక ప్రదీప్, బండారు మురళి, నాయకులు కలవచర్ల కష్ణ, తడక సుమన్ గౌడ్, జి. శివ ప్రసాద్, పి. గణేష్, సంసాని వంశీకష్ణ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి హనుమకొండలోని అంబేద్కర్ సర్కిల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తీగల మల్లారెడ్డి, విజేందర్ రెడ్డి, సంపత్ పాల్గొన్నారు.

దామెర : దేశంలోని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల నియోజకవర్గంలోని దామెర మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి న అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్ ఆలీ ,ఎంపీటీసీ పోలం కపాకర్ రెడ్డి, బిల్లా రమణారెడ్డి ,రమేష్ ,పోతుల కొమ్మాలు, హిందీ నాగేశ్వరరావు, బాబురావు, శంకర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐనవోలు : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ మధుమతిరవీందర్‌రావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, ఎంపీటీసీ కల్పన మధుకర్, ఉప సర్పంచ్ సతీష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు. పంతిని లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ ను ఊరేగింపు నిర్వహించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ సృష్టికర్త భారతరత్న అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూస చిరంజీవి రెడ్డి,మేటె చిరంజీవి, కొత్తూరు సునీల్, బొమ్మినేని రాకేష్ రెడ్డి, రూపురెడ్డి సాయిరెడ్డి, ఎండి రఫీ, గ్యాదరి భాస్కర్, ఇల్లందుల ఎలీషా, ఎండి రహీం పాషా,బరిగేలభాస్కర్, ఫైండ్ల సంపత్, తమ్మడపల్లి సుమన్, కట్కూరి బాబు, గడ్డం శ్రీనివాస్, ఆనందం,కొత్తూరి ప్రతాప్ బరిగేలా రాజయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేయూ క్యాంపస్ : భారతరత్న, పేద పీడితవర్గాల ఆశాప్రధాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించాలని కేయూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం



అధ్యక్షకార్యదర్శులు ప్రొఫెసర్ ఈసం నారాయణ, డాక్టర్ పుల్లా శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దూరవిద్య కేంద్రం పీఆర్వో డాక్టర్ సంగాల ఎప్రామ్ రాజ్, ఎస్టీఎల్సీతఈ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ పోలే పాక ప్రతాప్, మంద శ్యాం, బేడ బుడగ జంగాల యూత్ అసోషియేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పాటి వెంకటేశ్, సంగాల స్వామి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం నాయకులు పర్వతగిరి రాజు అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంద రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం నాయకులు పర్వతగిరి రాజు పూలమాల వేసి నివాళులులు అర్పించారు. ప్రజలందరికి స్వీట్లు,పండ్లు పంపిణి చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ చైర్మన్ బయ్యా తిరుపతి, పరికిరాల వాసు,వార్డు మెంబర్లు కాడబోయిన రవి యాదవ్, తనుగుల సందీప్, బయ్యాకుమారస్వామి, పెరుమాండ్ల శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు..

అక్కంపేటలో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు కమలాపురం రమేష్, ఎం సి మార్కెట్ చైర్మన్ గజ్జి విష్ణు, ఇమ్మడి పవన్, జడ్పిటిసి కక్కెర్ల రాజు, అగ్రంపహాడ్ గ్రామంలో సర్పంచ్ అన్నపూర్ణ,మాదాసి ఏలీయా, రాజు పూలమల వేసి నివాళులు అర్పించారు. ఆయనతో పటు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కక్కెర్ల రాజు గౌడ్,సావురే రాజేశ్వర్ రావు బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి లు పూలమాల వేసి నివాళులు అర్పిచారు. ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీపీ మార్క సుమలత పూలమాల వేసి నివళులు అర్పించారు. ఆమెతోపాటు తహసీల్దార్ సురేష్ కుమార్,ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ చేతన్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎన్కతల్లా హంసాల్ రెడ్డి,అర్షం మధుకర్,బొమ్మగాని రవి గౌడ్,వార్డ్ మెంబర్ నత్తి రవి,పాసుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : మండలకేంద్రం వేలేరులోని అంబేద్కర్ చౌరస్తాలో గ్రామ సర్పంచ్ కాయిత మాధవ రెడ్డి అధ్వర్యంలో గ్రామ పంచాయితీ పాలకవర్గం , అంబేద్కర్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. 132 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి సమ్మిరెడ్డి, జెడ్పిటీసి చాడ సరితా రెడ్డిలు మాట్లాడాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకి పునరంకిత మవుదామన్నారు. కార్యక్రమంలో వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుసేన్, మల్లికుదుర్ల ఉపసర్పంచ్ గోవింద సురేష్, ఎంపిటిసి బాల్నే వేంకటేశ్వర్లు, కో– అప్షన్ ఎండి జానీ, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అద్యక్షులు కొడూరి రవి, గడమల్ల మొగిలి, మొగిలిచెర్ల చంద్రమౌలి, ప్రజాప్రతినిధులు, వివిద రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, తాజా, మాజీ ఉత్సవ కమిటీ బాద్యులు, అంబెద్కరిస్టులు, ప్రజలు పాల్గొన్నారు.

కాజీపేట : భారత రాజ్యాంగ నిర్మాణ కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను కాజీపేట పరిధిలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. నిట్ వరంగల్ లో జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ ఎస్సీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ లర్నింగ్ సెంటర్ నందు అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఐటి హైదరాబాద్ ప్రొఫెసర్ కష్ణమోహన్, ఓయాసిస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జె.ఎస్.పరంజ్యోతి, నిట్ వరంగల్ డైరెక్టర్‌ఎన్వి రమణరావు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐటీ వరంగల్ రిజిస్ట్రార్ ఎస్ గోవర్ధన్‌రావు, ఎస్సీ ఎస్టీ సెల్ లైజన్ ఆఫీసర్ ప్రొఫెసర్ ఎస్ అనురాధ, తోట మధు, మాయారం ఆడె, ఆదర్శ్,శేఖర్ నాయక్, చందర్, విదేశ్ రామ్, దేవ రాజ్, లోక్ నాయక్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో

భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్132 జయంతి కార్యక్రమం కాజీపేట చౌరస్తా లో మహనీయుల విగ్రహ ప్రతిస్థాపన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ కమిటీ జాతీయ కార్యదర్శి,మహనీయుల విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ముఖ్య సలహాదారు పసునూరి మనోహర్ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవెసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిలువేరు ఆశీర్వాదం, పిల్లి కిస్టపర్, కొడవటి రవి, రెనుకుంట్ల మహేష్,ఇప్ప శ్రీకాంత్, అరూరి కుమారస్వామి, జెరిపోతుల సారంగపాణి, శ్రీధర్, బాబురావు, రాజేందర్, బస్కే రాజు తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ నగర్‌లో

47 డివిజన్ బాపూజీ నగర్ సిద్ధు టెంట్ హౌస్ దగ్గర బిఆర్ఎస్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు, బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ మెంబర్ కాటాపురం రాజు, శిరుమల్ల దశరథం, కొండ్ర శంకర్, సిరిపాక కుమార్, సిలివేరు మల్లికార్జున్, పాలడుగుల రామస్వామి, పాలడుగుల మనోహర్, పొడిశెట్టి జార్జ్, ఎస్డి సర్వర్, గబ్బెట కరుణ్ పాల్గొన్నారు..

కాజీపేట చౌరస్తాలో

కాజీపేట చౌరస్తానందు చైతన్య రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు పిల్లి కష్ణఫర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జ్ఞాపకార్థ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం తెలుగు జాతికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బస్కే రాజు తదితరులు పాల్గొన్నారు.

మడికొండ చౌరస్తాలో..

మడికొండ చౌరస్తా నందు 46 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వస్కులా నాగరాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కాంటెస్ట్ కార్పోరేటర్ వాస్కులా శంకర్ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 64వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ బైరిలింగమూర్తి,మాజీ వైస్ ఎంపీపీ జిల్లా రవీందర్, సీనియర్ నాయకులు వారాల వెంకన్న, మాజీ డివిజన్ అధ్యక్షులు వస్కుల శ్రీను, కొప్పుల నవీన్ యాదవ్, బాబు, శ్రీనివాస్, శివ నాగరాజు, రమేష్, దువ్వ విజయ్, కాజిపేట్ మండలం రైతు సంఘము ప్రెసిడెంట్ నీలం వేణు, రాజు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ లోకో షెడ్లో

కాజీపేట ఎలక్ట్రికల్ లోకో షెడ్ నందు ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైల్వే



ఎంప్లాయిస్ అసోసియేషన్ ఈఎల్ఎస్ బ్రాంచ్ కార్యదర్శి కురుసపల్లి రవీందర్ అధ్యక్షతన అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ప్రశాంత్ కృష్ణసాయి , డీఈఈ అభిషేక్ మిశ్రా, మజ్దూర్ యూనియన్ నాయకులు కక్ర యాదవ రెడ్డి లు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పరకాల : డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో నూతన కాంస్య అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనితరామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గజ పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ,అధికారులు తోపాటు వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ వాదులు భారీసంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించి నినాదాలు చేస్తూ పండుగల జయంతి వేడుకలను జరుపుకున్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో...

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని 200 ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు లేని వాళ్ళ అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి, నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ విజయచందర్‌రెడ్డి, నాయకులు డాక్టర్ సంతోష్ కుమార్, మార్త బిక్షపతి, ఎర్రం రామన్న ,గురు ప్రసాద్ ,సోమ రాజు, నిరంజన్ ,వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు..

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో .....

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ కూడలిలో నూతనంగా ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బొచ్చు కళ్యాణ్, ప్రశాంత్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. డాక్టర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి సత్యనారాయణ రావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చిందం రవి, మారపల్లి రవీందర్, నిమ్మల రమేష్, దుబాసి కష్ణమూర్తి, ఎండి వలీ హైదర్, రఫీ, రవిపాల్, రాజు, చిరంజీవి, వెంకట్, రాజిరెడ్డి, శంకర్, సదానందం, శీను పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, తహసిల్దార్ చలమల్ల రాజు, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, ఆర్ ఐ శరత్ కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : రాజ్యాంగం ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల వల్లనే బడుగు, బలహీన వర్గాలు ఆత్మ గౌరవంతో జీవిస్తున్నారని బడుగు రిజర్వేషన్ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చింత భాస్కర్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం బడుగు రిజర్వేషన్ హక్కుల పోరాట సమితి (బిఆర్ హెచ్ పిఎస్) ఆధ్వర్యంలో నగరంలోని సీకేఎం కళాశాల వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చింత భాస్కర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు సౌరం కటయ్య, కలకోట ప్రభాకర్, దామెర శ్యామ్, తరాల కుమార్, హన్మకొండ విజయ్, కోడిశాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సుబేదారి : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకను ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షతన నిర్వహించబడింది. ముందుగా ప్రిన్సిపల్ డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ని వాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య అనుమంతు, అధ్యాపకులు , సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : భారత రాజ్యాంగ రూపకర్త బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి పురస్కరించుకొని, మండలంలోని అన్ని గ్రామాల్లో, తహసిల్దార్ కార్యాలయం, మండల ప్రజాపరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, బస్టాండ్ కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహిం విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గుజ్జుల రవీందర్ రెడ్డి, ఎంపీపీ మేకల స్వప్న, ఎంపీడీవో తూర్పాటి సునీత ,సిఐ ఏ ప్రవీణ్ కుమార్, ఎస్సై జక్కుల పరమేష్, అంబేద్కర్ సంఘం నాయకులు గొర్రె మహేందర్, నరేష్ కుమార్ ,పలువురు నాయకులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో....

మట్టెవాడ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా రంగశాయి పేట ఆర్టిఏ జంక్షన్ నుండి హెడ్ పోస్ట్ ఆఫీస్ వరంగల్ వరకు భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించినారు అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ డివైఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రంగయ్య హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడుతూ కుల నిర్మూలన అంటరానితనం సామాజిక న్యాయం లౌకిక భావంతో అందరూ ఉండాలని ఆ రోజుల్లో అనేక అవమానాలను ఎదుర్కొని భారత రాజ్యాంగాన్ని నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ బొక్క చిరంజీవి నలిగంటి రజిని అరుణ జను బిక్షపతి రజియా రాజు రఫీక్ చిరంజీవి శ్రీనివాస్ బేతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

43 వ డివిజన్ నక్కలపల్లిలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహ కమిటీ ఆధ్వర్యంలోడాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి అధ్యక్షులు సాదు రాజశేఖర్, కేవీపీస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేకు కట్ చేసి స్వీట్స్ పంపిణీ నిర్వహించారు. ఉసిల్ల కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాదు రాజశేఖర్, ఉసిల్ల కుమార్, మన్నే నర్సింగరావు, బన్న యాదగిరి, ఉసిల్ల ఆంజనేయులు, దయాకర్, శ్రీనివాస్, అంబేద్కర్, రాజేందర్, యశ్వంత్ హరిబాబు అరుణ లక్ష్మి, చంద్రకళ, లావణ్య, సరోజన, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.







ఘనంగా భారతరత్న బీఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

భారత దేశ సుపరిపాలన కోసం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సీపీఎం మండల కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 132వ జ యంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో సీపీఎం మండల కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు అంబేద్కర్ విగ్ర హానికి పూల మాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రపంచ దేశాలలోకెల్లా భారత రాజ్యాంగం గొప్పదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాన్ని సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పుల్లా అశోక్, మంద సుచేందర్, పార్టీ సభ్యులు ఈర్ల సురేందర్, ఎండీ.అనిఫా, అజీమా, కరుణ, వనజ, లొకిని శ్రీను, సమ్మక్క, మౌనిక, బాబు, సాంబయ్య, శ్రీనివాస్, కుమారస్వామి, చంద్రశేఖర్, శ్రీవాణి, శివ, సుష్మిత, మౌనిక, రాజు, రమ, సమ్మయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగట్టుగుట్టలో..

మండలంలోని ఎర్రగట్టుగుట్ట శివారు గుడిసె వాసుల కాలనీలో హన్మకొండ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు నాంపల్లి మౌనిక, పోతరాజు కర్ణ, లంక దాసరి సుస్మిత, గోల్కొండ శివ, సముద్రాల రాజు, లంక సిరి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మనువాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

మనువాదానికి వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మారపెల్లి మల్లేష్ పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా నాయకులు గోల్కొండ కుమార్, మండల నాయకులు





దామెర సుదర్శన్, ఎల్లయ్య, దార ప్రమీల, స్వరూప, సత్తెమ్మ, కిరణ్, సుమన్, కష్ణ తదితరులు పాల్గొన్నారు.

తరంగిణి యూత్ ఆధ్వర్యంలో...

మండల కేంద్రంలోని తరంగిణి యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బస్టాండులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువత బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ నినాదాలతో, డిజే సౌండ్ పాటలతో ఊరేగింపు నిర్వహించి అంబేద్కర్ స్ఫూర్తిని యువతలో రగిలించారు.

అసమానతలు లేని సమాజ నిర్మాణమే డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌కు నిజమైన నివాళి

అసమానతలు లేని సమాజ నిర్మాణమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి అన్నారు. హన్మకొండ గుండ్ల సింగారం ఇందిరమ్మ కాలనీలో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో నేటికీ కొనసాగుతున్న అసమానతలు, కుల వివక్షత, అంటరానితనం నిర్మూలనకై కషి చేయడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిన్నతనంలోనే అనేక అసమానతలను, అంటరానితనాన్ని, కులవిక్షతను ఎదుర్కొన్నాడన్నారు. కుల వివక్షత, అంటరానితనం నిర్మూల కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన చదువుకు, ఊరికి దూరంగా ఉంటూ, తనలాంటి పరిస్థితి భవిష్యత్తు తరాలకు రాకుండా ఉండేందుకు కోసం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసి రిజర్వేషన్లు పొందపరిచారని, అలాంటి రిజర్వేషన్లను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తొలగించడం కోసం కుట్రపన్నుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ రిజర్వేషన్లను అమలు కాకుండా చేస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని గౌరవించలేకుండా పోతుందని, రిజర్వేషన్లను, భారత రాజ్యాంగ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లాసహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, డివైఎఫ్ఐ గుండ్ల సింగారం ఇంచార్జ్ మొలుగూరి అశోక్, సంతోష్, నరేష్,రాజేష్,రాజు, డి.సింధు, కుమార్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

నడికూడ : సంఘ సంస్కర్త, అంటరానితనం, కుల వివక్షను రూపుమాపేందుకు కషిచేసిన మహనీయుడు డా.బి.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా నడికూడ మండల ఎంపీపీ, జెడ్పిటిసి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, దళిత నాయకులు నడికూడ మండల కేంద్రంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అన్నివర్గాల వారికి ఆర్థిక, సామాజిక, న్యాయ రాజకీయరంగాల్లో సమన్యాయం ఉండాలని ఆకాంక్షించి.. భావితరాల భవిష్యత్తును దష్టిలో పెట్టుకొని రాజ్యాంగాన్ని రచించిన భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను స్పూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, దళిత నాయకులంతా హైదరాబాదులో నిర్మించిన 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహవిష్కరణకుబయలుదేరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూయ రవీందర్, జెడ్పిటిసి కోడపాక సుమలత కరుణాకర్, వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురుశెట్టి చంద్రమౌళి, కార్యదర్శి గణపతి రెడ్డి, సర్పంచులు రవీందర్ రావు, బొట్ల సంధ్య రవి, గూడెం కష్ణమూర్తి, మేకల రమేష్, ఉమా సదానందం, రాజు, సాంబశివరెడ్డి, సరిత రాజిరెడ్డి, ఎంపీటీసీలు సతీష్, చేరాలు, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎమ్మార్వో మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలు, మూఢనమ్మకాలపై అవగాహన



నవతెలంగాణ-కాజీపేట

సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్ఎస్ఆర్ గార్డెన్ సమీపంలోగల ఏకశిలా స్కూల్ నందు పోలీస్ కళాబృందం వారిచే సైబర్ నేరాలు, మూఢనమ్మకాలు, 100 డైల్ ప్రాముఖ్యత, చైల్డ్ అవేర్నెస్, మహిళల అక్రమ రవాణా, జూదము, గంజాయి రవాణా తదితర అంశాలపై పోలీస్ కళాబందం వారిచే విద్యార్థులకు అవగాహన ప్రదర్శన కార్యక్రమాన్ని సీఐ వేణు అధ్యక్షతన నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసిపి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ శంకర్ నేరాలు పారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని, నేరాల నియంత్రణకు సీసీ కెమె రాలు అవసరం అన్నారు. ప్రస్తుత సమాజంలో మూఢనమ్మకాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో 100 డైల్ చేయాల న్నారు.

చిన్నపిల్లల అక్రమరవాణా చట్టరీత్యా నేరం, యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళా జాగతి బందం ఇన్చార్జి ఏఎస్ఐ నాగమణి, మెజీషియన్ నారాయణ, ఎస్సై దివ్య,హెడ్ కానిస్టేబుల్ జయ రాజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితుడికి జంగా పరామర్శ



నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ పశ్చిమ కాజీపేట 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి నాగరాజు తండ్రి ఇమ్మడి రవి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హనుమకొండ ఏకశిలా హాస్పిటల్ చికిత్స పొందుతుండగా శుక్రవారం ఇమ్మడి ర విని మాజీ డిసిసిబి చైర్మన్ జంగారాఘవరెడ్డి ఆసుపత్రి వెళ్లి ప రామర్శించారు అనంతరం ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నా రు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, గుర్రపు కోటేశ్వర్, 47వ డివిజన్ కంటెస్టు కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్, నాయకులు ఇమ్మడి బాబు విద్యాసాగర్, దొంగల కుమార్, సత్యవరం మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలి వెళ్లిన నేతలు

శాయంపేట : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని హైదరాబాదులోని ట్యాంక్‌బండ్ సమీపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండల పరిధిలోని దళిత నాయకులు శుక్రవారం ఆర్టీసీ బస్సుల్లో తరలి వెళ్లారు. ఈ యాత్రను ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

అనంతరం గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు, దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.

మండల పద్మశాలి నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



నవతెలంగాణ-వేలేరు

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రిజిస్టర్ నెంబర్ 98 / 2023 ఆధ్వర్యంలో సభ్యులు మండ ల పద్మశాలి నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా కూరపాటి శ్రీనివాస్,ఉపాధ్యక్షు లుగా మండల రమేష్,ప్రధాన కారదర్శిగా గజ్జలిరాజు, కోశాధికారి గాదొంత లక్ష్మీనారాయణ,ముఖ్య స లహాదారులుగా బిల్ల వెంకటేశ్వర్లు, గజ్జల్లి కుమారస్వామిలను ఎన్నుకున్నారు. జిల్లా బాధ్యులుగా కూరపాటి రమేష్, బిల్ల యాదగిరి, జిల్లా ప్రచార కార్యకర్తగా కూరపాటి రమేష్ లను నియమించు కున్నారు . అనం తరం మండల స్థాయిలో , గ్రామస్థాయిలోని ముఖ్యమైన కార్యవర్గ సభ్యులను ఓట రు నమోదు కూడా చే సారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య హాజరయి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పాషికంటి రాజేంద్రప్రసాద్, కార్యదర్శి వాల్లదాసు శ్యామ్ కుమార్, జిల్లా మెంబర్ మురళి కష్ణ, మండలంలో పద్మశాలీలు పాల్గొన్నారు.

స్థూప ఆవిష్కరణ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నల్లబెల్లి

బహుజన బంధువు, పీడిత వర్గాల ఆశాజ్యోతి ఎంసిపిఐ (యు) అఖిలభారత ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ మహ్మద్ గౌస్ స్థూపావిష్కరణ, ద్వితీయ వర్ధంతి సభను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరించి ఎంసిపిఐ(యు) మండల కార్యదర్శి దామ సాంబయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో దామ సాంబయ్య మాట్లాడుతూ వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం, కొత్తూరు గ్రామంలో ఈనెల ఏప్రిల్ 19న ఉదయం 11 గంటలకు కామ్రేడ్ ఎండి గౌస్ 51 ఫీట్ల స్థూప ఆవిష్కరణ, ద్వితీయ వర్ధంతి సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, మహేందర్, రాజు, సాంబయ్య, గోపి, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.



తాగునీటికి ప్రత్యామ్నాయంగా బోరు ఏర్పాటు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏబీతండా గ్రామపంచాయతీ పరిధిలోని మూడు తండాలు ఉట్టి తండా, బోటి కాడి తండా,హక్యా తండాల వాసులకు శ్రీరామ ఆంజనేయ ఆలయ నిర్మాణంలో భాగంగా నీటి సౌలభ్యం కోసం శుక్రవారం బోరు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయా తండాల వాసులు స్థానిక జడ్పీటీసి సింగులాల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తండా పెద్ద మనుషులు మోహన్, భూక్యా రాములు, బానోతు శ్రీను, భూక్యా వీరన్న నాయక్, రమేష్, రాజేందర్, నాను, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి



అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

నవతెలంగాణ-రేగొండ

భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. శుక్రవారం రేగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట నిర్మాణ కమిటీ చైర్మన్ కోలేపాక బిక్షపతి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, రేగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నిషిధర్ రెడ్డి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయన మార్గంలో నడుస్తామని తెలిపారు. సర్పంచ్ ఏడు నూతుల నిశిధర్ రెడ్డి, ఎంపిటిసి మైసా సుమలత బిక్షపతి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయాల నర్సయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైస రమేష్, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పట్టేం శంకర్, ఉప సర్పంచ్ గండి తిరుపతి, ఎంపీటీసీ ఐలి శ్రీధర్ గౌడ్, అడ్వకేట్ బొట్ల థమస్, ప్రొఫెసర్ మోర అశోక్, తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌కు తరలిన నాయకులు, అధికారులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

హైదరాబాద్‌లో 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహ విష్కరణ కార్యక్రమానికి శుక్రవారం మండలం నుండి పలువురు నాయకులు, అధికారులు బస్సులో తరలి వెళ్లారు. ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి జెండా ఊపి బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు. దేశంలోనే అతి పెద్ద 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిగడ్డమీద సెక్రటేరియట్ ముందు అమర వీరుల స్థూపానికి అందుబాటులో ఏర్పాటుచేయడం ప్రజల అదృష్టం అన్నారు. డీఆర్డీఓ నాగ పద్మజ, ఎమ్మార్వో రాజ్ కుమార్, తాడువాయి ఎమ్మార్వో ములకనూరు శ్రీనివాస్, ఎంపీడీవో గోవిందరావుపేట ఇంచార్జ్ ప్రకాష్, ఎం పి ఓ సాజిద, గోవిందరావుపేట మీడియా ఇంచార్జ్ పర్థీరాజ్ ఉట్ల, ప్రజాప్రతినిధులు తరలివెళ్లారు. అనంతరం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ : ఏఎస్పీ

నవతెలంగాణ-మంగపేట

సమాజంలోని అనగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఏటూరునాగారం సబ్ డివిజన్ ఏఎస్పీ సంకీర్త్ కొనియాడారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని కమలాపురం, రమణక్కపేటలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ జయంతిని కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, పార్టీల నాయకులతో పాటు అంబేద్కర్ యువజన సంఘాలు, ప్రజాసంఘాలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు ఉత్సవాలు నిర్వహించి అంబేద్కర్ ఎ కొనియాడారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మండల కేంద్రంతో పాటు, కమలాపురం, కోమటిపల్లి, నర్సాపురం బోరు, తిమ్మంపేట, రమణక్కపేట, రాజుపేట, అకినేపల్లి మల్లారం గ్రామాల్లో నిర్వహించారు. నాయకులు వత్సవాయి శ్రీధర్ వర్మ తోట రమేష్, గుమ్మడి సోమయ్య, తాటి కష్ణయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, మైల జయరాం రెడ్డి, బాడిశ నాగ రమేష్, పరికి శ్రీనివాస్, ఎస్సై తాహెర్ బాబా, గొప్ప సమ్మారావు, లొడిగ శ్రీనివాస్ గౌడ్, నరేష్, తదిరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి : జెడ్పిటిసి

నవతెలంగాణ-చిట్యాల

గ్రామ గ్రామాన అంబేద్కర్ 132 జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కట్కూరు మొగిలి విగ్రహ దాత కట్కూరి నరసయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకల్లో జడ్పిటిసి పాల్గొని అంబేద్కర్ ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్పిటిసి సాగర్ ఎస్సై కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత దేశం గర్వించదగ్గ గొప్ప మహోన్నత వ్యక్తి అన్నారు. అంబేద్కర్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. స్థానిక ఇన్చార్జి సర్పంచ్ పూర్ణ చంద్రరావు, ఎంపీటీసీ కట్కూరి పద్మా నరేందర్, కోఆప్షన్ మెంబర్ ఎండి రాజ మహమ్మద్, ఏఐఎస్ నాయకులు పుల్ల మల్లయ్య రాజేందర్, అంబేద్కర్ వాదీ, మాత శ్రీ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ దొంతుల శ్రీనివాస్, నేషనల్ కోఆర్డినేటర్, రిపోర్టర్ చందు తదితరులు పాల్గొన్నారు.



టేకుమట్లలో అంబేద్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-టేకుమట్ల

మండల కేంద్రంతో పాటుగా మండలం లోని అన్ని గ్రామాలలో శుక్రవారం అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే రిజర్వేషన్లు కల్పించబడి, దళిత బడుగు బలహీన వర్గాలు ప్రజలు ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందుతున్నారన్నారు. టేకుమట్ల సర్పంచ్,ఎంపీటీసీలు పొలాల సరోత్తమ్ రెడ్డి, ఆది సునీతా రఘు, ఉప సర్పంచ్ నిమ్మల స్వామి, వార్డ్ మెంబర్లు, ఆశ కార్యకర్త, వివిధ గ్రామాల ప్రజలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

నవతెలంగాణ-గోవిందరావుపేట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి సుధాకర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఏ ఒక్క కులానికో నాయకుడు కాదని భారత దేశం మొత్తం గర్వించదగ్గ తత్వవేత్త అని అన్నారు. మొక్కవోని ధైర్యంతో ఎస్సి,ఎస్టీ,బీసీ మైనార్టీలకు స్వేచ్ఛ, సమానత్వం, స్వాతంత్రం ప్రసాదించాడన్నారు. మండల నాయకులు రసపుత్ సీతారాంనాయక్, జంపాల ప్రభాకర్, ఎంపీటీసీలు చాపల ఉమాదేవి- నరేందర్ రెడ్డి, గుండెబోయిన నాగలక్ష్మి- అనిల్ యాదవ్, , పాలడుగు వెంకటకష్ణ, తేళ్ల హరిప్రసాద్, వేల్పుగొండ పూర్ణ, సూదిరెడ్డి జనార్దన్ రెడ్డి, జెట్టి సోమయ్య, పెండెం శ్రీకాంత్, సర్పంచ్ ముద్దబోయిన రాము, ఉపసర్పంచ్ బద్దం లింగారెడ్డి, రామచంద్రపు వెంకటేశ్వర్ రావు, జంపాల చంద్రశేఖర్ పాల్గొన్నారు.



అంబేద్కర్ ఆశయాలను సఫలీకృతం చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా బస్టాండ్ ఆవరణలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జన్మదిన సందర్భంగా ఆయన విగ్రహానికి ములుగు మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కుల వివక్షకు తావులేకుండా అత్యున్నత విలువలతో కూడిన లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా భారత దేశాన్ని తీర్చిదిద్దేందుకు, బాబాసాహెబ్ అనుసరించిన ఆశయాలు కార్యాచరణ మహోన్నతమైనవని అన్నారు. అంబేద్కర్ దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగబద్ధంగా సాధ్యమైందని తెలిపారు. ములుగు పట్టణ కమిటీ అధ్యక్షులు ఛెన్న విజయ్, బీఆర్ఎస్ యువజన విభాగం నియోజక వర్గ ఇన్చార్జ్ కోగిల మహేష్, మండల మైనారిటీ విభాగం అధ్యక్షులు రాజా హుస్సేన్, మండల ఉపాధ్యక్షులు అజార్, మాజీ సర్పంచ్ గుగ్గిల్ల సాగర్,ముఖ్య నాయకులు నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.



అందరివాడు అంబేద్కర్.. కాంగ్రెస్ ఎస్సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రితం

నవతెలంగాణ-మల్హర్ రావు

అందరివాడు అంబేద్కర్ ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ విభాగం అధ్యక్షుడు ప్రితం అన్నారు. బారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు పురస్కరించుకుని మండలంలోని తాడిచెర్ల, రుద్రారం, కొండంపేట,కొయ్యూర్,వల్లెంకుంట గ్రాల్లో అన్ని వర్గాల నాయకులు,ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రుద్రారంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి,ఆయా గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వక్త బండి రాజయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు,పంచాయతీ కార్యదర్శులు, ఎంపిటిసి రావుల కల్పన మొగిలి, పీఏసిఎస్ ఇంచార్జి చైర్మన్ ప్రకాష్ రావు, కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్, ఉపసర్పంచ్ ఇందారపు చెంద్రయ్య, మంథని మార్కెట్ డైరెక్టర్ దేవేర్నేని రాజేశ్వర్ రావు, పోలోజు సత్యనారాయణ, ఆర్ని సత్యనారాయణ పాల్గొన్నారు.



హుమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో .....

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ మనవ హక్కుల మండలి (ఎన్‌హెచ్‌ఆర్సీ) మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తాడిచర్లలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఎన్ హెచ్ ఆర్సీ మండల అధ్యక్షులు చింతల కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడారు.. ప్రజాస్వామ్య దేశంలో ఒక వజ్రాయుధం లాంటి ఓటు హక్కును కల్పించిన గొప్ప మహనీయులని కొనియాడారు. అంబేద్కర్ కల్పించిన ఈ హక్కును ప్రలోభాలకు తలొగ్గకుండా ప్రజా సేవా చేసే వ్యక్తిని ఎన్నుకునేందుకు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రాజ్యాంగ పరిరక్షణకు యువత పోరాటం లో ముందుండాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జీవిత చరిత్ర పై ఎన్‌హెచ్ ఆర్సీ మండల ఉపాధ్యక్షులు బండి సుధాకర్ పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. ఎన్ హెచ్ ఆర్సీ జిల్లా ఉపాధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, మండల ప్రదాన కార్యదర్శి జంబోజు రవింధర్, ఎన్ హెచ్ ఆర్సీ సభ్యులతో అన్ని వర్గాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవితం ఆదర్శనీయం : అదనపు కలెక్టర్ వైవి గణేష్

నవతెలంగాణ - ములుగు

అంబేద్కర్ జీవితం ఆదర్శనీయమని ఆయన రాజ్యాంగం దేశానికే దిక్సూచి అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వైవి గణేష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ 13 వ జయంతి ఉత్సవాను ఘనంగా నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరికా గోవిందనాయక్ డి ఆర్వో రమాదేవితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధిలో కలెక్టర్ కృష్ణ ఆదిత్య పర్యవేక్షణలో ప్రజలకు సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్నామన్నారు. ఇటీవలే ములుగు జిల్లాకు జాతీయస్థాయిలో నీటి సమృద్ధి పై అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని నడి ఒడ్డున 125 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా



రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులతో పాటు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. డీఆర్ఓ రమాదేవి మాట్లాడుతూ మహిళలకు సమాన హక్కులు కలిగాయంటే అంబేద్కర్ విశేష కృషి అని అన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా వైద్యాధికారి అప్పయ్య ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి, ప్రజా సంఘ నాయకులతో కలిసి వాలు పూలమాల వేసి నివాళుర్పించారు. బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా షెడ్యూల్ కులముల వెల్ఫేర్ అధికారి ఎస్ లక్ష్మణ్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి, డీ ఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ అప్పయ్య, కలెక్టరేట్ కార్యాలయ ఏఓ విజయభాస్కర్, తాహాసిల్దార్ సత్యనారాయణ స్వామి, జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి యువజన సర్వీసుల శాఖ అధికారి పివి రమణ చారి కుల సంఘాల జేఏసీ అధ్యక్షులు మంజల బిక్షపతి గౌడ్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ సభ్యులు జన్ను రవి చుంచు రవి మహేష్ నాయక్ రాసమల్ల సుకుమార్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నక్క బిక్షపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇరుగుపైడి నెమలి నరసయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్ సేవాలాల్ సేన రాష్ట్ర నాయకురాలు జ్యోతి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బాబూరావు, రజక సంఘం జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శంకర్, నేతకాని సంఘం నాయకులు కాంతారావు, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ప్రధాన కార్యదర్శి నూనె రాములు తెలంగాణ పూర్ వెల్ఫేర్ సొసైటీ నాయకులు కొట్టేపాక ప్రభాకర్, మేడిపల్లి శ్యాము ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మకంటి రమేష్ వర్మ, నాయకపోడు సంఘం నాయకురాలు తైనేని సరోజన, మాదిగ ఉద్యోగుల సమైక్య నాయకులు కాకి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి : జిల్లా సీనియర్ జడ్జి మాధవి

నవతెలంగాణ - ములుగు

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి కొరకు చేయాలని జిల్లా సీనియర్ జడ్జ్, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాధవి తెలిపారు.జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికా సంస్థల సూచనలు మేరకు శుక్రవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయ (కేజీబీవీ) మాధవరావుపల్లిలో ఘనంగా జరుపుకున్నారు. మాధవి పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాం



గం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అంబేద్కర్ అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడన్నారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ నిర్మాత అని తెలిపారు. అనంతరం విద్యార్థులకు న్యాయ సేవాధికార



సంస్థ ఆధ్వర్యంలో బిస్కెట్లు పంపిణీ చేశారు. మేకల మహేందర్ జనరల్ సెక్రటరీ బార్ అసోసియేషన్ ములుగు, న్యాయవాదులు కె సునీల్ కుమార్, బల్ల ప్రతాప్, కేజీబీవీ టీచర్స్ పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశా దీపం అంబేద్కర్ : ఎంపీపీ

అణగారిన వర్గాలకు ఆశాదీపం డాక్టర్ అంబేద్కర్ అని ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుదీర్ అన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా నూతన జిల్లాగా ములుగును ఏర్పాటు చేసి కేసీఆర్ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు.



ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మండలంలోని పస్రా ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో శుక్రవారం తిక్క దుర్గారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ , ఎంఎస్‌పి ములుగు జిల్లా ఇన్‌చార్జి ఇరుగుపైడి , ఎం ఎస్ పీ ములుగు జిల్లా సీనియర్ నేత మడిపల్లి శ్యాంబాబు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఎంఎస్ ఎఫ్ ములుగు జిల్లా కన్వీనర్ వాసం పెల్లి చైతన్య, బీసీ సంఘం నాయకులు కృష్ణ ప్రసాద్, ఎమ్మా ర్పీఎస్ నాయకులు తోకల రాంబాబు, మునిగాల సాంబయ్య పసుల భద్రయ్య సుంచు యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్ ఇచ్చే ఘన నివాళి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

భారత రాజ్యాంగ పరిరక్షణ పౌరులుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు మనమిచ్చే నిజమైన ఘన నివాళి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పసర గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పస్రా సెంటర్లో మండల కార్యదర్శి తీగలా ఆగి రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభు త్వం మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెడుతూ



కార్మిక చట్టాలను సవ రించాలంటూ భారత రాజ్యాంగాన్ని మార్చాలని ప్రాథమిక హక్కులను తుంగ తుంగలో తొక్కుతోందన్నారు. రోజు రోజుకు భారత రాజ్యాంగంపై దాడి చేస్తుందని అన్నారు. సమాన పనికి సమాన వేతనం స్త్రీ పురుష లింగ భేదం లేకుండా కులరహిత స మాజం కావాలని అంబేద్కర్ రాజ్యాం గాన్ని రచించారని అన్నారు . కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ దాడులు చేస్తుందని అన్నారు. ప్రజలంతా రాజ్యాంగ పరిరక్షణకై ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పొదిళ్ల చిట్టిబాబు గొంది రాజేష్, అంబాల పోశాలు సీనియర్ నాయకులు మండల కమిటీ సభ్యులు కడారి నాగరాజు, సప్పిడి ఆదిరెడ్డి, అంబాల మురళి, ప్రజా సంఘాల నాయకులు బి సంజీవ సిరిపల్లి జీవన్, మాధవ, శ్రావణ్ పిట్టల అరుణ్, జ్యోతి పాల్గొన్నారు.

దేశ అభివృద్ధికి పునాదులు వేసింది అంబేద్కర్

బీజేపీ మండల అధ్యక్షులు కోయల్ కార్ నిరంజన్

నవతెలంగాన-పలిమెల



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమల మండలంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి 132 వ జయంతి పలిమెలలో ఆయన చిత్రపటానికి బీజేపీ మండల అధ్యక్షులు కోయల్ కార్ నిరంజన్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిరంజన్ మాట్లాడుతూ... దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందడానికి పునాదులు వేసింది అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని నిర్మించి భారతదేశ పేరు ప్రఖ్యాతలను విశ్వవ్యాప్తం చేశారన్నారు. డుగు బలహీన అభ్యున్నతికి పాటుపడి అంటూరానితనం రూపుమాపేందుకు కృషి చేశాడన్నారు. అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని, వారి సిద్ధాంతాలను అనుసరిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. బీజేపీ మండల ఉపాధ్యక్షులు రవీందర్, బీజేవైఎం మండల అధ్యక్షులు ఉపేందర్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు జయకర్, నాయకులు రాకేష్, రాజు, మాంతయ్య, తదితరులు పాల్గొన్నారు

అంబేద్కర్ వాది శ్రీనివాసుకు సన్మానం

నవతెలంగాణ-చిట్యాల



అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు అంబేద్కర్ వాది దొంతుల శ్రీనివాసును జడ్పిటిసి గొర్రె సాగర్, ఎస్సై కృష్ణ ప్రసాద్ శుక్రవారం శాలువాతో సన్మానించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాతృ శ్రీ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ నేషనల్ కోఆర్డినేటర్ దొంతుల శ్రీనివాసును సన్మానించారు. సర్పంచ్ పూర్ణచంద్రరావు, ఎంపీటీసీ కటుకూరు పద్మా నరేందర్, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి, కోఆప్షన్ మెంబర్ ఎండి రాజ మహమ్మద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కటుకూరు మొగిలి తదితరులు పాల్గొన్నారు.



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన

మహానుభావుడు అంబేద్కర్ : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే సీతక్క కొనియాడారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించి ఆమె మాట్లాడారు. అంటరానితనం సామాజిక అసమానత నిర్మూలనకు జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు. దళితులు, వెనుకబడిన వారి హక్కుల కోసం జీవితాంతం పోరాడారన్నారు. శ్రామిక వర్గం , మహిళల హక్కులకు ఆయన ఎప్పుడూ మద్దతు పలికారని కొనియాడారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి, నల్లెల భరత్ కుమార్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షకీల్,సహకార సంఘం వైస్ చైర్మన్ మర్రి రాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నునేటి శ్యామ్, మండల ఉపాధ్యక్షులు ఆర్షం రఘు, బొడ రఘు, ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.



జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో...

నవతెలంగాణ - ములుగు

జిల్లా విద్యాశాఖాధికారి ములుగు కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయ క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి మహనీయులు చెప్పిన విధంగా దేశంలో ప్రతి పౌరుడికి హక్కులు సమానంగా అందాలన్నారు. అంబేద్కర్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యాలయ కోఆర్డినేటర్ అర్షం రాజు, ఉపాధ్యాయులు జనగాం బాబురావు, మధుసూదన్, శిరుప సతీష్ కుమార్, దేవ్ సింగ్, రాజన్న, రామ్మూర్తి, రవళిక డిసిఇబి సహాయ కార్యదర్శి విక్రం రాజ్ తదితరులు పాల్గొన్నారు.



తాహసిల్దార్ కార్యాలయంలో....

నవతెలంగాణ-గోవిందరావుపేట

గోవిందరావుపేట మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అల్లం రాజకుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రాజకుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అంబేద్కర్ ఆశయాలను గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలలో అందరూ భాగస్వాములు కావాలని, అదే మనం అంబేద్కర్ ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలు ఎప్పటికీ మరిచిపోలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ జరుపుల మమత ఆర్ ఐ రాజేందర్ వీఆర్ఏలు పాల్గొన్నారు.



ఏజెన్సీలో ఘనంగా అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని ఏజెన్సీలో వాడవాడలా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లు, పంచాయతీల ఆవరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాల్వపల్లి లో తిప్పనపెల్లి ఎల్లస్వామి అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. ములుగు జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి హాజరై మాట్లాడారు. అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలతోపాటు అందరికి ప్రభుత్వ ఫలాలు చెందాలని, సామాజికంగా, ఆర్థికంగా అందరినీ సమానంగా చూడాలని రాజ్యాంగాన్ని రూపొందించాడన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, అన్ని పాఠశాలల్లో, అన్ని గ్రామ పంచాయతీలలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. తాసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, ఎస్సై వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండుగా మల్లయ్య, మాజీ అధ్యక్షుడు దిడ్డి మోహన్ రావు, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, కాటాపూర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గంగిలి విజయ్, యూత్ అధ్యక్షులు దిడ్డి రంజిత్, మాజీ సర్పంచ్ లంజపల్లి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



గణపురంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ-గణపురం

అంబేద్కర్132 జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో సిద్దయ్య. సింగరేణి లాంగ్వల్ ప్రాజెక్టులో పిఓ రాజశేఖర్, తహసిల్దార్ కార్యాలయంలో సతీష్ కుమార్, ఎంపీడీవో ఆఫీసులో అరుంధతి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అభినవ్, బీఆర్ఎస్ కార్యాలయంలో పోలుసాని లక్ష్మీ నరసింహారావు, అంబేద్కర్ భవన్ సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, గ్రామ అధ్యక్షులు తిక్క సంపత్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, నారాగాని దేవేందర్ గౌడ్, పొట్ల నగేష్, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్, సుధర్మ మలహలరావు చెన్నూరి రమాదేవి మధుకర్, ఆర్ఎంపి సంఘం మండల అధ్యక్షుడు హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుడు కూతురు రమణ, హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చాగర్తి లక్ష్మీనారాయణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బొల్లి బాబు. చిలువేరు ఉదయకర్, తిక్క రాధాకష్ణ ముప్పిడి శంకర్, బీసీ సంఘం మండల అధ్యక్షులు పోతర్ల మల్లి కార్జున్ సొన్నయిల వెంకటేష్, ఆలూరి మొగిలి ఆలూరి రాజయ్య జన్నె ప్రశాంత్ చిలువేరు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.